


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 309 | శుక్రవారం 20 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 309 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 20 FRIDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00

## క్యాబినెట్ సమావేశంలో 21 అంశాలపై చర్చించాం: మంత్రి పార్థసారథి

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి
- 475 జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకానికి ఆమోదం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్ కు నిర్ణయం
- అమరావతి నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదం


3వ పేజీలో


అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు ఏపీ క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశం వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. నేటి మంత్రివర్గ సమావేశంలో 21 అంశాలపై చర్చ జరిగిందని తెలిపారు. గతంలో చేపట్టకుండా నిలిపివేసిన పనులను పునఃపరిశీలిస్తామని చెప్పారు. పరిశీలన తర్వాత ఆయా ప్రాజెక్టులు తిరిగి చేపట్టేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ముఖ్యంగా, అమరావతి నిర్మాణం కోసం ప్రతిపాదనలకు నేటి మంత్రివర్గం పచ్చజెండా ఊపిందని తెలిపారు. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేసేందుకు నిర్ణయించినట్టు వెల్లడించారు. 45 పనులకు రూ.33 వేల కోట్ల నిధులు ఖర్చు చేసేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇవ్వడం జరిగిందని చెప్పారు. బుడమేరు,

### ప్రతి నలుగురిలో ఒకరు...

## టీడీపీ సభ్యత్వం కోరుకుంటున్నారు: సీఎం చంద్రబాబు

- ముమ్మరంగా టీడీపీ మెంబర్ షిప్ డ్రైవ్: ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలతో టెలీ కాన్ఫరెన్స్
- 76 లక్షల సభ్యత్వాలతో చరిత్ర సృష్టించామన్న చంద్రబాబు
- డిసెంబరు 30 నాటికి సభ్యత్వాల నమోదు పూర్తి చేయాలని దిశానిర్దేశం
- రూ.100 సభ్యత్వ రుసుముతో రూ.5 లక్షల బీమా ఇచ్చే ఏకైక పార్టీ టీడీపీ అని వెల్లడి

అమరావతి: గత కొంతకాలంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై భారీ స్థాయిలో దృష్టి సారించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంగా జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టీడీపీ సభ్యత్వ నమోదుపై ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 76 లక్షల సభ్యత్వాలతో చరిత్ర సృష్టించామని అన్నారు. అందరి భాగస్వామ్యంతోనే ఈ స్థాయిలో సభ్యత్వ నమోదు సాధ్యమైందని తెలిపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటిదాకా 76,89,103 మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు. టీడీపీపై నమ్మకం, విశ్వాసంతో సభ్యత్వం తీసుకుంటున్నారని చంద్రబాబు వివరించారు. ప్రతి నలుగురిలో ఒకరు టీడీపీ సభ్యత్వం కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందని స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా రూ.1.35 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. కేవలం రూ.100 సభ్యత్వంతో రూ.5 లక్షల బీమా అందించే ఏకైక రాజకీయ పార్టీ టీడీపీ అని వెల్లడించారు. 685 మంది పార్టీలో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారని, శాశ్వత సభ్యత్వం ద్వారా వచ్చిన నిధిని కార్యకర్తల కోసం ఖర్చు చేస్తామని తెలిపారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న నియోజకవర్గాల్లో నారా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న



మంగళగిరి ముందుందని చంద్రబాబు వెల్లడించారు. మంగళగిరిలో 71, గంగాధర నెల్లూరులో 38, పెదకూరపాడులో 37 శాతం సభ్యత్వాల నమోదుతో ముందున్నాయని వివరించారు. డిసెంబరు 30వ తేదీ లోపు సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి త్వరలోనే గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు. పార్టీకి ఎవరూ చెడ్డపేరు తీసుకురావొద్దని, ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

**కేబినెట్లో ఆ మంత్రులపై చంద్రబాబు సీరియస్..!**

ఏపీలో ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో ప్రధాన అజెండాపై చర్చ జరిగింది. అనంతరం సీఎం చంద్రబాబు రాష్ట్రంలో తాజా పరిణామాలు, మంత్రుల పనితీరు, ఇతర అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు మంత్రుల పనితీరుపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. వీరి పనితీరు వల్ల ప్రభుత్వంపై పడుతున్న ప్రభావాన్ని సైతం వారికి గుర్తుచేశారు. దీంతో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఇవాళ కేబినెట్ భేటీలో మంత్రుల శాఖల్లో ఫైళ్లు పెండింగ్ లో ఉండటంపై సీఎం చంద్రబాబు స్పందించారు. మంత్రులు టెక్నాలజీని సరిగ్గా వాడుకోకపోవడాన్ని కూడా చంద్రబాబు తప్పుబట్టారు. మంత్రి దగ్గరికి ఏదైనా ఫైలు వచ్చి ఎంత సేపు పెండింగ్‌లో ఉంటోందో తనకు తెలుసని చంద్రబాబు తెలిపారు. మంత్రుల పనితీరును తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు సీఎం వారికి తెలిపారు. జిల్లాలకు వెళ్లని ఇన్ ఛార్జ్ మంత్రుల తీరుపైనా చంద్రబాబు సీరియస్ అయ్యారు.రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకొస్తున్న పాలసీల్ని మంత్రులు లోతుగా పరిశీలించకపోవడంపైనా చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిలో కొంతమంది మంత్రులు అస్సలు వాటిపై అధ్యయనం చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపైనా తన మంత్రుల పనితీరుపై తన పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. మరోవైపు ఇప్పటికే ఆరునెలల పాలనలో పలు కేబినెట్ సమావేశాల్లో మంత్రులు తమ శాఖలపై పట్టు సాధించాలని చంద్రబాబు సూచిస్తూనే ఉన్నారు. అయినా కొందరు మంత్రుల వైఖరిలో మార్పు రావడం లేదని చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తో

### పోరాటాలకు సమయం ఆసన్నమయింది...

## నాయకులుగా ఎదగడానికి మీకు ఇదొక అవకాశం: జగన్

- చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్న జగన్
- చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించారని వ్యాఖ్య
- చంద్రముఖిని లేపడమంటే పులి నోట్లో తల పెట్టడమేనని ఆరోజు చెప్పానన్న జగన్
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని మండిపాటు


3వ పేజీలో

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ మరోసారి విరుచుకుపడ్డారు. ఆరు నెలలు కూడా తిరగకముందే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని... ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వంపై రాలేదని ఆయన అన్నా రు. ఉమ్మడి అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ప్రతినిధులు, పార్టీ నేతలతో గురువారం జగన్ బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై మనమంతా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమయిందని జగన్ అన్నారు.

## కూటమి కొత్త ఎమ్మెల్సీలు

### పవన్ సిఫార్సు, చంద్రబాబు ఛాయిస్..!


3వ పేజీలో

అమరావతి: ఏపీలో పదవుల కోసం కూటమిలోని మూడు పార్టీల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. రాజ్యసభ సీట్ల భర్తీ పూర్తి కావటంతో ఇప్పుడు ఎమ్మెల్సీ సీట్ల కోసం పోటీ పెరిగింది. నామినేటెడ్ లిస్టులో ఎవరికి అవకాశం ఉంటుందనేది ఇప్పటికే దాదాపు స్పష్టత వచ్చింది. దీంతో, ఎమ్మెల్యేగా పోటీకి అవకాశం దక్కని నేతలు ఎమ్మెల్సీ కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే, ప్రస్తుతం ఉన్న ఖాళీలు .. రాబోయే రోజుల్లో మొత్తంగా 13 వరకు ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ చేయాల్సి ఉంటుంది. దీంతో, ఈ లిస్టు పైన ఇప్పటికే చంద్రబాబు - పవన్ ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. కూటమిలోని మూడు పార్టీల్లోని సీనియర్లు ఎమ్మెల్సీ సీట్ల పైన ఆశలు పెట్టుకున్నారు. మండలిలో ఇప్పటికే వైసీపీ నుంచి కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, జయ మంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. వీటిని ఛైర్మన్ ఆమోదించాల్సి ఉంది. ఆమోదించిన తరువాత ఎన్నికల సంఘం ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేస్తే వారి స్థానంలో నలుగురి ఎంపిక పైన ఇప్పటికే ఒక నిర్ణయం జరిగినట్లు తెలుస్తోంది. నాలుగు ఎమ్మెల్సీ ల రాజీనామాల ఆమోదం పొందితే అదే లిస్టులో మరో నలుగురు ఉన్నట్లు సమాచారం.

### బీజేపీ ఎంపీలు నన్ను నెట్టేశారు...

## నాకు గాయమైంది: లోక్ సభ స్పీకర్‌కు ఖర్గే లేఖ

- అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు
- పార్లమెంటు ప్రాంగణంలో తోపులాట
- తన మోకాళ్లకు గాయమైందన్న ఖర్గే
- విచారణ జరిపించాలని లోక్ సభ స్పీకర్ కు లేఖ



న్యూఢిల్లీ : అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు విపక్షా లను ఆగ్రహావేశాలకు గురి చేశాయి. ఈ నేప థ్యంలో, నేడు పార్లమె ంటు ప్రాంగణం రణరం గాన్ని తలపిం చింది. ఎన్డీయే, ఇండియా కూ టమి ప క్షాల ఎంపీల మధ్యతో పులాట జరగ్గా... బీ జేపీ ఎంపీలు ప్రతాప్ చంద్ర సారంగి, ముఖేశ్ రాజ్ పుత్ గాయపడ్డారు. వీరిలో ప్రతాప్ చంద్ర సారంగికి తలకు లోతైన గాయం కావడంతో వైద్యులు కుట్లు వేశారు.

3వ పేజీలో

### మేం జగనన్న సైనికులం..

## ఎవరికీ భయపడం: రోజా

- భయమనేది జగన్ బ్లడ్ లోనే లేదన్న మాజీ మంత్రి
- ఈవీఎంలను మానిప్యులేట్ చేసి అధికారంలోకి వచ్చారని ఆరోపణ
- ప్రభుత్వం నీతిమాలిన రాజకీయాలు చేస్తోందని మండిపాటు


3వ పేజీలో

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ ఆరు నెలల్లో ప్రజలకు చేసిన మంచి ఏమీలేదని మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా విమర్శించారు. ప్రజలకు మంచి చేయాల్సిన నేతలు వైసీపీ లీడర్లపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని మండిపడ్డారు. ఈ ఆరు నెలల కాలంలో వైసీపీ నేతల ఇళ్ల ముందు గుమ్మాలు కొట్టడం, పొలాలకు అడ్డం గాగోడలు కట్టడం తప్ప వారు

## అంబేద్కర్ రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తెచ్చేందుకు బీజేపీ కుట్రలు పన్నుతోంది: షర్మిల



అమరావతి: దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీలు దైవంగా పూజించే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను బీజేపీ అవమానించిందంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు ఆ పార్టీ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. అంబేద్కర్ పై వ్యాఖ్యలతో దళితులు, గిరిజనుల మనోభావాలను అమిత్ షా దెబ్బతీశారని ఆరోపించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ తో కలిసి బీజేపీ కుట్రలు పన్నుతోందని షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.మనుస్మృతిని విశ్వసిస్తుంది కాబట్టే బీజేపీ అనుక్షణం రాజ్యాంగంపై దాడికి పాల్పడుతోందని అన్నారు. బహిరంగ సభా వేదికలతో పాటు సాక్షాత్తూ పార్లమెంట్ లోనే అంబేద్కర్ ను అవమానిస్తున్నారని, హేళన చేస్తున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యసభలో అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా, ఏఐసీసీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ లో పలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వైఎస్ షర్మిల తెలిపారు.

రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

# భరత్ రామ్" నీ అవినీతి భాగోతాలన్నీ ప్రజలకు తెలుసు



రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం :అధికారంలో ఉండగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ చేసిన అవినీతి, అరాచకాలన్నీ ప్రజలకు తెలుసని, అందువల్లే నాడు గాల్లో నెగ్గిన అతడిని ప్రజలు గాల్లోనే ఉంచేశారని తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, బుడ్డిగ రాధా, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ బుడ్డిగ రవి, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్ అన్నారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుడ్డిగ రాధా మాట్లాడుతూ నగరాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం మంచి ఆలోచనలతో ముందుకు వెళుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌పై భరత్ రామ్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆదిరెడ్డి వాసును ఈవీఎం ఎమ్మెల్యే అంటూ గాలి ఎంపీ హీనమైన వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో ఆదిరెడ్డి వాసుకు 72 వేల మెజారిటీ వచ్చిందని విషయం గుర్తుంచుకోవాలని భరత్ రామ్‌కు సూచించారు. ఇసుకలో రోజుకు 24 లక్షలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు వస్తోందని, వచ్చిన ఆ డబ్బును లెక్కపెట్టేందుకు మూడు కౌంటింగ్ మెషిన్లు వినియోగిస్తున్నారని భరత్ రామ్ చేసిన వ్యాఖ్యలను ఖండిరచారు. గతంలో ఆదిరెడ్డి వాసు కు సీటు రాదని భరత్ రామ్ అనేవాడని, చంద్రబాబు, లోకేష్ మాట్లాడుతుంటే భరత్ రామ్ వారి గదిలోకి దూరి వారి మాటలు విన్నట్టు ఇసుకలో డబ్బులు వచ్చేస్తున్నాయన్న భ్రమలో ఉన్న భరత్ రామ్ ఆ డబ్బును లెక్కిస్తున్నప్పుడు గదిలో ఉన్నాడేమోనని ఎద్దేవా చేశారు. తండ్రి సమానుల్కెన ఆదిరెడ్డి అప్పారావుకు చెప్పు చూపించినప్పుడే భరత్ పతనం ప్రారంభమైందని, భరత్ తండ్రి మార్గాని నాగేశ్వరరావు సంస్కారం ఉన్నవారని, భరత్ సంస్కార హీనుడని మండిపడ్డారు. లిక్కర్ షాపుల నుంచి నెలకు రూ. 14 లక్షలు ఆదిరెడ్డి వాసుకు అందుతున్నాయన్న భరత్ రామ్‌కు ప్రస్తుతం నష్టాల్లో ఉన్న ఆ మద్యం షాపులను తీసుకునే దమ్ముందా అని సవాల్ విసిరారు. అధికారంలో ఉన్నప్పుడు అతను తీసుకున్నట్టే ఆదిరెడ్డి వాసు కూడా కమీషన్లు తీసుకుంటున్నాడన్న భ్రమలో భరత్ రామ్ జీవిస్తున్నాడని, ఆ అవసరం ఆదిరెడ్డి కుటుంబానికి లేదని స్పష్టం చేశారు. మంచి ఆలోచనలతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముందుకు వెళు తున్నారని, భాస్కర్ నగర్ భూ మాఫియాపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో చర్చ పెట్టారని, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లకు సంబందించిన 80 మందిని లోపల వేయించారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా వేదిక, మహిళల రక్షణ కోసం మీ భద్రత %-% మా బాధ్యత కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, మహిళ రక్షక్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. మరో 30 ఏళ్లు రాజమండ్రికి ఆయనే ఎమ్మెల్యేగా ఉంటారని, మంత్రి కూడా అవుతారని ధీమా వ్యక్తం చేశారు. బుడ్డిగ రవి మాట్లాడుతూ సొంత వర్గాని చెందిన హాస్య నటులు రేలంగి, బీసీల కోసం పోరాడిన దొమ్మేటి విగ్రహాలు పెట్టలేని, అలాగే దళితులకు ఏనాడు ఏం చేయని భరత్ రామ్‌కు బీసీలు, దళితుల గురించి మాట్లాడే న్కెతిక హక్కు లేదన్నారు. ఆ రెండు విగ్రహాలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసే పెట్టించారన్నారు. జెఎన్ రోడ్డులోని ప్రభు తోటలో 18వ తేదీన జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. అక్కడ కొన్ని తీర్మానాలు చేయగా వాటి అమలు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారన్నారు. ఆదిరెడ్డి కుటుంబంపై నిందలు వేస్తే ఆకాశం పై ఉమ్మేసినట్టేనని అన్నారు. ఆవ భూములు, కో ఆపరేటివ్ బ్యాంక్ లో భరత్ రామ్ చాలా అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు బయట చాలా బలంగా వినిపిస్తున్నాయన్నారు. శాంతియుతంగా పాదయాత్ర చేసుకుంటూ వెళుతున్న అమరావతి రైతులపై దాడి చేసిన ఘనుడు భతర్ రామ్ అని, అలాంటి హీనుడు భరత్ రామ్‌కు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఆదుకునే కుటుంబం ఆదిరెడ్డి కుటుంబంపై వ్యాఖ్యలు చేసే ముందుకు ఆలోచించి మాట్లాడాలని సూచించారు. దాస్యం ప్రసాద్ మాట్లాడుతూ మతిభ్రమించి ఖాళీగా ఉంటున్న గాలి ఎంపీ భరత్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుపై చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. సొంత పార్టీలోనే అతని పరిస్థితి అతనికే అర్థం కావడం లేదన్నారు. అతని సొంత పార్టీ తరపున చేపట్టే కార్యక్రమాలకే అతడినికి పిలవడం మానేశారని, ఒకరిద్దరు తప్పితే అతని చుట్టూ ఇంకెవరూ ఉండడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆ అధికార మదంతో ఇన్నీసుపేట బ్యాంకు చ్కెర్మన్ కోళ్ళ బాబుతో బలవంతంగా వైకాపా కండువా వేయిస్తే భరత్ రామ్ ప్రవర్తన నచ్చక కోళ్ళ బాబు ఆ పార్టీని వీడి బయటకు వచ్చేశారన్నారు. అలాగే చల్లా శంకరరావు, కొయ్యల రమణ, బుడ్డిగ రవి ఇలా ఎంతో మందిని భయపెట్టి పార్టీలో చేర్చుకోవాలి చూశాడని ఆరోపించారు. చనిపోయే వరకూ అతని కోసమే పని చేసిన వైకాపా నాయకుడు కడలి వెంకటేశ్వరరావు మృతి చెందితే కనీసం పరామర్శకు కూడా వెళ్ళలేదని, ఆయన కుటుంబానికి నేను ఉన్నానంటూ భరోసా కూడా ఇవ్వలేని హీనుడు భరత్ రామ్ సిగ్గుండాలంటూ ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కడలి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. ఎవరికి ఇబ్బంది వచ్చినా అండగా ఉండే నాయకుడు ఆదిరెడ్డి వాసు అని స్పష్టం చేశారు. ప్రజా నాయకుడు ఎవరో... ప్రజా భక్షకుడు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చేయదన్నారు. అందుకే భరత్ రామ్ ఇంకా హాయిగా తిరుగుతున్నాడని, భరత్ర రామ్ అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని అన్నారు. ఆదిరెడ్డి కుటుంబంపై ఇంకొకసారి లేనిపోని ఆరోపణలు చేస్తే ఖబడ్దార్ చూస్తూ ఊరుకోమన్నారు. మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు తవ్వా రాజా, కోకోనట్ వాసు, కోసూరి చండీప్రియ, ఊర్లంకల లోకేష్, గొర్రెల రమణి, కర్రి కాశి, మళ్ల వెంకరాజు, శ్యామ్ పాల్గొన్నారు.

# ఎస్సీ ఉప కులాల స్థితిగతులపై ఖచ్చితమైన గణాంకాలు

## ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా





కాకినాడ, రాయల్ జర్నలిజంఎస్సీ ఉప కులాల వారిగా సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై ఖచ్చితమైన గణాంకాలతో సమగ్ర వివరాలను అందించాలని ఎస్సి ఉపకులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధికారులను కోరారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పర్యటలో భాగంగా ఆయన గురువారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ హాలులో ఉమ్మడి జిల్లాలో భాగమైన నాలుగు జిలాలకు సంబంధించి ఎస్సీలలోని ఉపకులాల వారిగా జనాభా, వారి స్థితిగతులపై అధికారులతో సమీక్షించి, ఆయా ఉప కులాల ప్రజల నుండి అభిప్రాయాలు, వినతులు, విజ్ఞప్తులను స్వీకరించారు. అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి 2011 జనాభా గణన ఆధారంగా ఎస్సీ ప్రజల గణాంకాలను ఏక సభ్య కమీషన్ ఛైర్మన్ కు వివరించారు. 2011 జనాభా గణాంకాల ప్రకారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం జనాభా 52,85 ,824 మంది ఉండగా, ఇందులో 9,57, 302 మంది (18.11 శాతం) ఎస్సి జనాభా ఉన్నారని కలెక్టర్ వివరించారు. ఉమ్మడి జిల్లాలో అక్షరాస్యత 70.50 శాతం ఉండగా, ఎస్సి కులాల జనాభాలో అక్షరాస్యత 69.37 శాతంగా ఉందని, పురుషలలో 72.96 శాతం, మహిళలలో 65.79 శాతం అక్షరాస్యులుగా ఉన్నారని తెలిపారు. ఎస్సీలలోని 59 ఉపకులాలకుగాను, జిల్లాలో 44 ఉపకులాల ప్రజలు ఉన్నారని, వీరిలో ప్రధానంగా 68.507 శాతం మాల, మాల అయ్యవారు వర్గం, 22.132 శాతం మాదిగ వర్గం, 4.873 శాతం ఆది ఆంధ్ర వర్గం, 1.556 శాతం రెల్లి వర్గం ప్రజలు ఉండగా మిగిలిన ఉప కులాలలో ఒకటి కంటె తక్కువ శాతం ఉన్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా అంతటా విస్తరించిన ఎస్సీ జనాభా, ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారని వారి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి అంశాలలో వారి స్థితిగతులను, ప్రభుత్వ పధకాల ద్వారా వారికి లభిస్తున్న తోడ్పాటు గురించి కలెక్టర్ కమీషన్ కు వివరించారు. అనంతరం ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉత్తర్వులు, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి ఉపకులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై అధ్యయనానికి ఏకసభ్య కమీషన్ ను ఏర్పాటు చేసిందని, 2011 జనాభా ఆధారంగా పూర్వ 13 జిల్లాల స్థాయిలో ఎస్సీలలోని 59 ఉపకులాల పరిస్థితులపై అధ్యయనాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమతమ శాఖలలో పనిచేస్తున్న ఎస్సి ఉద్యోగల వివరాలను, కాడర్, ఉపకులాల వారీగా ఖచ్చితమైన గణాంకాలతో కూడిన సమాచారం తమకు సమర్పించాలని కోరారు. జడ్పి సిఈఓ, డిపిఓలు స్థానిక సంస్థలలో ఎస్సీల ప్రజాప్రతినిధ్యంపై ఉపకులాల వారీగా సమాచారం అందజేయాలని కోరు. అలాగే విద్య, ఉపాధి రంగాలలో ఉపకులాల వారీ సమాచారాన్ని డిఈఓ, డిఆర్డిఏ, మున్సిపాలిటీ, ఆర్టిసి తదితర శాఖల అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారులతో సమావేశం అనంతరం ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ వివిధ ఎస్సి ఉపకులాలకు చెందిన ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుండి అభిప్రాయాలు, వినతులు, విజ్ఞాపనలను స్వీకరించారు.

# బిజెపి ఎంపీలపై దాడి చేసిన రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలి


## పోతు గుంట రమేష్ నాయుడు



రాయల్ జర్నలిజం రాజంపేట డిసెంబర్ 19:నేడు పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద ప్రతిపక్ష పార్టీలు నినాదాలు చేస్తూ బిజెపి ఎంపీ లైన పీసీ సారంగి మరియు ముఖేష్ రాజపుత్ వారిపైన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దాడి చేయడం చాలా హేమమైన చర్య అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంటే వారు పార్లమెంట్లో చర్చించాలి గాని ఇలా గుండా లాగా ప్రవర్తించడం చాలా సిగ్గుమాలిన చర్య రాహుల్ గాంధీ వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బిజెపి డిమాండ్ చేసింది బిజెపికి ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంది కాబట్టే తిరిగి ప్రతిఘటించలేదని వారు అన్నారు అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పైన జరిగిన చర్చిలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి సరైన గౌరవం ఇచ్చిన దాఖలాలు లేవు చరిత్ర మనకు చెప్తుంది.బాబా సాహెబ్ అంబేద్కర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కపటబుద్ధినే చూపించింది. ఎన్నికలలో రెండుసార్లు ఓడించింది.ఆయనను పార్లమెంటు లోకి రాకుండా చేసింది.కానీ బిజెపి ప్రభుత్వం ఆయన్ని భారతరత్న తో గౌరవించింది. ఆయన జీవితానికి సంబంధించిన 5 ప్రదేశాలను పంచతీర్థాలుగా అభివృద్ధి చేసింది. ఇప్పుడు ఏకీకృత కోడ్ బిల్లును తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి నిజమైన గౌరవాన్ని ఇస్తుంది బిజెపి మాత్రమే. అంబేద్కర్ గారి ఆశయాలు ముందుకు తీసుకెళు తుంది ఒక బీజేపీ మాత్రమే కాంగ్రెస్కు అంబేద్కర్ పేరులోని' ఆ 'క్యూడా పలికే అర్హత లేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మూర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీ పాపయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బీజేపీ పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బిజెపి సీనియర్ నాయకులు గాజుల శ్రీనివాసులు బీజేవైఎం నాయకులు రాయల్ కిరణ్ సూర్య తదితరులు పాల్గొన్నారు

# నిర్లక్ష్యంతో మాకు చెడ్డపేరు తేవద్దు

- ప్రజలతో నవ్వుతూ మాట్లాడితే సగం సమస్య పరిష్కారం అయినట్లే
- 45 ,46 డివిజన్ల సచివాలయాలు ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- 86వ సచివాలయం తాళం వేసి ఉండడంపట్ల ఆగ్రహం






రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం: పనులపై వచ్చే ప్రజలను నవ్వుతూ పలకరిస్తే సగం సమస్య పరిష్కారం అయినట్టేనని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు.గురువారం మధ్యాహ్నం ఆయన స్థానిక కూటమి నాయకులతో కలిసి 45, 46 వార్డుల పరిధిలోని 83, 84, 85, 86 సచివాలయాల సముదాయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల రిజిస్టర్ పరిశీలించి ఎవరు ఎక్కడ ఉన్నారనేది అడిగి తెలుసుకున్నారు. 86వ సచివాలయం తాళం వేసి ఉండడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏదైనా పనిపై వచ్చే ప్రజలకు ఎవరు సమాధానం చెబుతారని మండిపడ్డారు. ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల తమ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. సచివాలయంలో ఎవరూ అందుబాటులో లేకపోతే చాలా గొప్ప ప్రభుత్వం అని మమ్మల్ని నిందిస్తారు. ఎవరో ఒకరు ఉండాలికదా అని ప్రశ్నించారు. అడ్మిన్ శెలవులో ఉన్నారని చెప్పగా ఆ తర్వాత బాధ్యత తీసుకోవాల్సిన మహిళాఉద్యోగి లక్ష్మీ సూర్య కూడా లేకపోవడంతో ఆమెను తొలగించి మరోకరిని నియమించాలని అధికారులకు సూచించారు. ఈ విషయమై కమిషనర్ తో మాట్లాడతానని చెప్పారు. భోజనం సమయం ఒంటిగంటకు... 12.45 గంటలకే వెళ్ళిపోతే ఎలా అని నిలదీశారు. అందరూ ఫీల్డ్ లో కి వెళ్ళకుండా ఒకరు ఆఫీసులో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశించారు. పాత పద్దతులు ఇంకా మారలేదా వెంటనే మార్చుకోండి అని హితవు పలికారు. స్థానిక కూటమి నాయకుల సహకారం తీసుకుంటే మీ పని సులువవుతుంది. వారు ప్రజలు కోసం ఏదైనా పని చేయాలని అడిగితే ప్రాధాన్యత ఇచ్చి చేయండి. వారు సొంతపని చేయాలని అడగడం లేదు కదా అలాంటప్పుడు చేయడానికి ఇబ్బంది ఏమిటి అని ప్రశ్నించారు. ఐరిష్, ప్రింటరు సమస్య ఉంటే తనకు ముందుగా చెప్పాలని, ఇప్పటికే చెప్పి ఉంటే నిన్న మంత్రి నారాయణ దృష్టికి తీసుకు వెళ్లి వాటిని ఏర్పాటు చేయించేవాడిని అన్నారు. స్థానిక కూటమి నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# భూకబ్జాదారుల భరతం పడతాం ...!



రాయల్ జర్నలిజం రాజంపేట డిసెంబర్ 19: రాజంపేటటిడిపి ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఒంటిమిట్ట భూకబ్జార్లను వదిలిపెట్టకుండా భరతంబట్టి పేదలకు న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇన్చార్జి సుగువాసి బాలసుబ్రమణ్యం వెల్లడించారు ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు గ్రామంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సుఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీభూమి మీ హక్కు అనే నినాదంతో పేదల భూములకు రక్షణ కల్పిస్తామన్నారు రెవెన్యూ సదస్సులద్వారా ప్రజలు ముంగిటకే పరిపాలన అనే విధంగా అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపారన్నారు 45 రోజుల్లో భూ సమస్యలను అధికారులు పరిష్కారం చేస్తానన్నారు రెవిన్యూ సదస్సుల ద్వారాభూమి లేని వారు ఇంటి స్థలం లేనివారు దరఖాస్తు చేసుకుంటే అధికారులు పరిష్కరిస్తారన్నారు కడప ఆర్డీవో జాన్ ఏర్విన్ మాట్లాడుతూ పెన్న పేరూరు సోమశిల మునగ ప్రాంతం గుర్తించి పరిహారం అందించాలని ప్రజలు కోరుతున్నారని వాటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు రాజంపేట రెవిన్యూ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య ఒంటిమిట్ట తహసిల్దార్ రమణమ్మ జిల్లా తెలుగుదేశం నాయకులు హరిప్రసాద్ తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఎస్వి రమణ పెన్న పేరూరు సర్పంచ్ లక్ష్మీ నరసయ్య టిడిపి యువ నాయకులు రఘురామిరెడ్డి బిజెపి నాయకులు గంగిరెడ్డి బాలరాజు యువరాజు తదితరులు పాల్గొన్నారు

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఒంటిమిట్ట చెరువు పంపింగ్ శాశ్వత పరిష్కారం చూపాలి..?

రాయల్ జర్నలిజం ఒంటిమిట్ట డిసెంబర్ 19 :ఒంటిమిట్ట చెరువు పంపింగ్ శాశ్వత ప్రాతిపదిక పైన నీరు అందించేందుకు మూడు కిలోమీటర్ల మేర ఇనుప గొట్టాల ద్వారా మీరు అందించాలని ఇందుకుగాను 10. 75 కోట్ల రూపాయలు వేయమవుతుందని 5000 ఎకరాల్లో పంటలు పండించే రైతుల సంక్షేమం కోసం నిధులను వెంటనే మంజూరు చేయాలని గౌరవనీయులు ఇరిగేషన్ శాఖ మాత్యులు శ్రీ నిమ్మల రామానాయుడు గారిని ఈరోజు సచివాలయంలోని ఆయన చాంబర్లో కలిసి వినతి పత్రం సమర్పించడం అయినది. 2014లో తెలుగుదేశం ప్రభుత్వంలో 34 ఒంటిమిట్ట పంపింగ్ స్కీమును ప్రారంభించడం జరిగిందని నాలుగు సంవత్సరాల పాటు 2019 వరకు దిగ్విజయంగా నడిచిన ఈ పంపింగ్ స్కీం 2019 నుంచి 2024 వరకు జగన్ రెడ్డి ప్రభుత్వ అసమర్ధ నిర్వహణ వలన మూలన పడిందని తక్షణం గడచిన నాలుగు సంవత్సరాలుగా కరువు కటకల్లో మునిగితేలుతున్న ఒంటిమిట్ట రైతాంగాన్ని ఆదుకోవాలని ఒంటిమిట్ట మండల దేవుని అభ్యర్థించడం జరిగింది. ఈ మేరకు మంత్రి ఉన్నతాధికారుల ద్వారా నివేదిక తెప్పించుకుని నిధులు మంజూరు చేసేందుకు తప్పక కృషి చేస్తామని హామీ ఇవ్వడం ఒంటిమిట్ట చెరువు విషయాన్ని ఇప్పటికే తమ దృష్టికి రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కూడా తీసుకురావడం జరిగిందని ఇరిగేషన్ శాఖ మంత్రి తెలుపడం జరిగింది. మంత్రిని కలిసిన వారిలో ఒంటిమిట్ట చెరువు సంఘం డైరెక్టర్ రేవెల్ల బాలమున్నయ్య పామూరు సుబ్రహ్మణ్యం మామిళ్ల ఈశ్వరయ్య మామిళ్ల కృష్ణయ్య తదితరులు కలవడం జరిగింది

# నాయకులుగా ఎదగడానికి మీకు ఇదొక అవకాశం: జగన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ వ్యతిరేకత వైసీపీకి అనుకూలంగా మారాలంటే ప్రజా సమస్యలపై కలిసికట్టుగా పోరాటం చేయాలని చెప్పారు. ప్రజల తరపున మనం గొంతు విప్పాలని పిలుపునిచ్చారు. నాయకులుగా ఎదగడానికి మీకు ఇదొక అవకాశం అని చెప్పారు.మన ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికి మనం ఎంతో చేశామని జగన్ చెప్పారు. అంతకంటే ఎక్కువ చేస్తానని చెప్పి ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికీ చంద్రబాబు హామీలు ఇచ్చారని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. వైసీపీ హయాంలో మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని అమలు చేశామని జగన్ చెప్పారు. మేనిఫెస్టోకు పవిత్రతను తీసుకొచ్చామని తెలిపారు. కరోనా వచ్చినా, ప్రభుత్వ ఆదాయం తగ్గినా, ఖర్చులు పెరిగినా సాకులు చూపకుండా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను, వాగ్దానాలను అమలు చేశామని చెప్పారు. తప్పుడు హామీలతో ప్రజలను చంద్రబాబు నమ్మించగలిగారని... జగన్ చేశారు కదా... చంద్రబాబు కూడా చేస్తారేమోనని ప్రజలు నమ్మారని... అందుకే మనం పరాజయం చెందామని అన్నారు. ఆరు నెలలు గడవకుండానే చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించారని చెప్పారు. చంద్రముఖిని లేపడమంటే పులి నోట్లో తల పెట్టడమేనని ఆరోజు చెప్పానని... ఈరోజు దాన్ని చంద్రబాబు నిజం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు బిర్యానీ పెడతానన్నారని... ఇప్పుడు బిర్యానీ పోయింది, పలావు కూడా పోయిందని ఎద్దేవా చేశారు. ప్రజలకు పథకాలు అందడం లేదని చెప్పారు. కరెంటు ఛార్జీల రూపంలో ప్రజలపై వేల కోట్ల భారాన్ని వేశారని మండిపడ్డారు. స్కామ్ ల మీద స్కామ్ లు నడుస్తున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని చెప్పారు.

# ఘనంగా ఇరిగేషన్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు



ఏలూరు సిటి,(రాయల్ జర్నలిజం) ఏలూరు డివిజన్ ఇరిగేషన్ కార్యాల యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ చిలకలపాటి దేవప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విచ్చేసిన అధికారులకు పూల బొకే అందించి స్వాగతంతో ఆసీనులను చేశారు.ఈ సెమీ క్రిస్మస్ వేడుకలను గత కొన్ని సంవత్సరాలుగా అధికారులు, కార్యాలయ సిబ్బంది నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు కుటుంబ సభ్యులతో తరలివచ్చి ఏసుక్రీస్తు జన్మదిన సుమధుర స్తుతి గీతాలు ఆలపించి దేవుని ఆరాధించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్జీవో అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్ క్రిస్మస్ సందేశాన్ని అందించి విచ్చేసిన అందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. అనం తరం క్రిస్మస్ కేకును కట్ చేసి పలువురు సిబ్బంది ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసు కొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ రేవు సతీష్ కుమార్, ఎస్టి సంఘ నాయకులు దేవరకొండ వెంకటేశ్వర్లు, ఏలూరు జిల్లా బిజెపి నాయకులు కారంకి శ్రీనివాస్ గౌడ్, పాస్టర్ విజయకుమార్, డి ఈఈ లు సీతారాం,సుజాత, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## 2018 నుంచి 2022 వరకు..

# ఏపీలో సైబర్ నేరాలపై 533 కేసులు

### ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వెల్లడి

### ఎంపీ మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి

ఏలూరు,- రాయల్ జర్నలిజం: గత ఐదేళ్లలో సైబర్ మోసాలకు సంబంధించి అవగాహన పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిందని, సైబర్ మోసాలకు సంబంధించి తీసుకున్న చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో "క్రైమ్ ఇన్ ఇండియా" సైబర్ మోసాలకు సంబంధించిన నేరాలపై డేటాను సేకరిస్తుందని, NCRB డేటా ప్రకారం 2018 నుంచి 2022 వరకు సైబర్ మోసాలపై ఏపీలో 533 కేసులు నమోదు కాగా, 255 ఛార్జ్ షీట్లు దాఖలు చేసినట్లు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 56 కేసులు నమోదైనట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 'లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల (LEAs) ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటాయని, సైబర్ స్టాకింగ్, సైబర్ వేధింపుల కోసం సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వ్యక్తులపై LEA s లు చట్టపరమైన చర్యలు తీసుకుంటాయని మంత్రి బదులిచ్చారు.



భారతీయ న్యాయ సంహిత, 2023 ప్రకారం వెంబడించడంపై మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు మొదటి నేరానికి జరిమానా, తదుపరి నేరారోపణలపై ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని, %దీచీూ% కింద శిక్షలతో పాటు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం- 2000 మహిళలపై సైబర్ నేరాలకు శిక్షలు విధిస్తుందని, సైబర్ నేరాల కట్టడికి ప్రభుత్వం 'ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్' ఏర్పాటు చేసిందని, అన్ని రకాల సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి 2019 ఆగస్టు 30న నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (www.cybercrime.gov.in)ని ప్రారంభించిందని మంత్రి తెలిపారు.ఆన్‌లైన్ సైబర్ ఫిర్యాదులను నమోదు చేయడంలో సహాయం పొందడానికి టోల్ ఫ్రీ నంబర్ '1930' అందుబాటులో ఉందని, హెల్ప్ లైన్ నంబర్ గురించి అవగాహన కల్పించడానికి, సంక్షిప్త సందేశాలు, ట్విట్టర్, ఫేస్ బుక్ , ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రచారం చేస్తున్నట్లు, సైబర్ క్రైమ్ ప్రివెన్షన్ పథకం కింద హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆర్థిక సహాయం అందిస్తుందని, 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సైబర్ ఫోరెన్సిక్-కమ్-ట్రైనింగ్ లాబొరేటరీలు ఏర్పాటు చేయగా, ఆర్థిక మోసాలను అరికడుతూ, మోసగాళ్ల నుంచి కాపాడేందుకు 'సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ప్రారంభించినట్లు మంత్రి సమాధానం ఇచ్చారు.

# పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు నూతన వస్త్రాలు పంపిణీ

### పది వేలకి పైగా క్రిస్మస్ కిట్ల్ అందజేసిన అరవింద్ అరసవిల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

ఏలూరు రాయల్ జర్నలిజంక్రిస్మస్ పండుగ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకలలో భాగంగా హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్, ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూప్ అధినేత, అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ ఫాండర్ అరసవిల్లి అరవింద్ ఆధ్వర్యంలో సౌత్ యూనివర్సిటీ (యుఎస్‌ఏ) సహకారంతో సెమీ క్రిస్టమస్ వేడుకలు జిల్లాలోని దెందులూరు మండల కొవ్వలి, దెందులూరు, అమ్మపాలెం, వేగవరం



గ్రామాల్లోని గల చర్చి లలోగురువారం ఉదయం అరసవిల్లి అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు క్రిస్టియన్ కుటుంబాలకు అవసరమగు నిత్యావసర సరుకులను మరియు స్త్రీలకు చీరలను పంపిణీ చేశారు.ముందుగా ఆయా చర్చిల నందు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈసందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ప్రెసిడెంట్ అరసవిల్లి అరవింద్ తమ చుట్టూ




ఉన్న సమాజానికి తమ వంతు సహాయం ఎల్లప్పుడూ అందించాలని ఇంకా ఎలాంటి అనేక సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని తపించి ఒక మంచి సేవా దృక్పధం కలిగిన వ్యక్తి అని ఆయన చేస్తున్న సేవలను వివరించారు. ఈ ట్రస్ట్ స్థాపించినప్పటినుండి ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎన్నో ఆర్థిక పరమైన సహాయా లు అందించి అనేక వేలమంది ప్రజల్లో మరియు వందల మంది కుటుంబాలలలో నిజమైన వెలుగులు నింపారని, ఇతరులకు సేవ అందించే విషయంలో అది ఎలాం టిదైనా సరే ఎప్పుడు వెనకడుగు వేయొద్దు అని తమ ట్రస్ట్ సభ్యులకు పిలుపునిచ్చినట్టుగా తెలియజేసారు. ఈకార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, పలువురు చర్చి ఫాదర్స్, పేద కుటుంబాల ప్రజలు పాల్గొన్నారు.

# కాళ్లకురి నాగబాబుకు ఎమ్మెల్సీ తోట పరామర్శ

మండపేట(రాయల్ జర్నలిజం) ఇటీవల గుండె కు స్టంట్ వేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కాళ్లకూరి శ్రీ రామ నాగేశ్వరరావు (నాగబాబు) ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు గురువారం పరామర్శిం చారు. పాత ఆంధ్ర బ్యాంక్ వీధిలోని నాగబాబు స్వగృహానికి చేరుకొని ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ వెంట మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ(రాజుబాబు), సొసైటీ మాజీ చైర్మన్ పెంకే గంగాధర్, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మీగడ శ్రీనివాస్,కౌన్సిలర్స్ పోతంశెట్టి



ప్రసాద్, పిల్లి శ్రీనివాస్,నాయకులు పెంకే వెంకటరావు, శిరంగు శ్రీనివాస్,పోలమాల సత్తిబాబు, సాధానాల శివ భగవాన్, చెన్నా గాంధీ, గ్రంధి నమశివాయ్య తదితరులు ఉన్నారు.

# కూటమి కొత్త ఎమ్మెల్సీలు

(మొదటి పేజీ తరువాయి)

ఇక, మార్చి నెలాఖరు లోగా మరో అయిదుగురు పదవీ విరమణ చేయనున్నారు.దీంతో, 12 ఖాళీలు ఖాయం గా కనిపిస్తున్నా..ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. మూడు పార్టీల్లోనూ ఒత్తిడి ఉండటంతో తొలి ప్రయార్టీ లిస్టు పైన నిర్ణయానికి వచ్చారని సమాచారం. అందు లో భాగంగా మంత్రిగా ఇప్పటికే ఖాయమైన మెగా బ్రదర్ నాగబాబు తో పాటుగా రాజ్యసభకు రాజీనామా చేసిన మోపిదేవి పేర్లు తొలి జాబితాలోనే ఖాయం కానున్నాయి. పట్టభద్రుల స్థానాలకు ఇప్పటికే టీడీపీ తమ ఇద్దరు అభ్యర్థులను ప్రకటించింది. భర్తీ చేయనున్న జాబితాలో జనసేన నుంచి నాగబాబుకు ఇస్తే ఆ పార్టీ సంఖ్య మండలిలో రెండు కు చేరనుంది. అదే విధంగా బీజేపీకి ఒక స్థానం ఖాయంగా ఇవ్వాల్సి ఉంటుందని టీడీపీ ముఖ్యులు చెబుతున్నారు .టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో పోటీ ఉంది. ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన నేతలు.. సీనియర్లు ఇప్పుడు ఎమ్మెల్సీ సీట్లు ఆశిస్తున్నారు. ఇందులో కొందరికి ఇప్పటికే హామీ దక్కింది. పిఠాపురం వర్మ, మాజీ మంత్రులు దేవినేని ఉమా, జవహర్, వంగవీటి రాధా,రెడ్డి సుబ్రహ్మణ్యం, గన్ని వీరాంజనేయులు, తిప్పేస్వామి, ప్రభాకర్ చౌదరి, కొమ్మాలపాటి శ్రీధర్, బీదా రవిచంద్ర యాదవ్, టీడీ జనార్ధన్, బుద్ధా వెంకన్న, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. దీంతో, సామాజిక - ప్రాంతీయ సమీకరణాలను పరిగణలోకి తీసుకొని ఎవరికి చివరగా చం ద్రబాబు అవకాశం ఇస్తారనేది ఇప్పుడు కూటమిలో ఉత్కంఠ పెంచుతోంది.

# నాకు గాయమైంది: లోక్ సభ స్పీకర్‌కు ఖర్గే లేఖ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఇద్దరు ఎంపీలకు ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స అందించారు. ఈ క్రమంలో, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. మకర్ ద్వార్ ఎంట్రన్స్ దగ్గర జరిగిన ఘర్షణ సందర్భంగా బీజేపీ ఎంపీలు తనను నెట్టివేశారని,దాంతో తాను అదుపుతప్పి కిందపడిపోయానని వెల్లడించారు. తన మోకాళ్లకు గాయమైందని ఆ లేఖలో పేర్కొన్నారు. తన మోకాళ్లకు అప్పటికే శస్త్రచికిత్స జరిగిందని, ఇప్పుడు కిందపడడంతో గాయం ప్రభావం మోకాళ్లపై ఎక్కువగా పడిందని ఖర్గే వివరించారు. వెంటనే కాంగ్రెస్ ఎంపీలు ఓ కుర్చీ తీసుకురావడంతో దానిపై కూర్చున్నానని తెలిపారు. అక్కడ్నించి తాను కుంటుతూనే సభకు వెళ్లానని పేర్కొన్నారు. ఈ తోపులాట ఘటనపై విచారణ జరిపించాలని తన లేఖలో డిమాండ్ చేశారు. రాజ్యసభ విపక్ష నేతపై ఇలాంటి దాడి జరగడం గర్హనీయమని వివరించారు.

# ఎవరికీ భయపడం: రోజా

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన సూపర్ సిక్స్ సహా ఇతర హామీల అమలుపై కనీసం ఆలోచన కూడా చేయడంలేదన్నారు. వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రభుత్వం ఎలా మోసం చేస్తోందో ప్రజలకు అర్థమైందని అన్నారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని, తప్పుడు కేసులు బనాయించి భయాందోళనలకు గురిచేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అయితే, భయమనేది తమ నాయకుడు జగన్ బ్లడ్ లోనే లేదని, ఆయన వెంట నడిచే సైనికులుగా తాము కూడా ఎవరికీ భయపడబోమని పేర్కొన్నారు. ప్రభుత్వ వేధింపులకు భయపడి ప్రశ్నించడం మానుకోబోమని స్పష్టం చేశారు. నగరి నియోజకవర్గంలోని వైసీపీ నేతలు, కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి కోసం ఎవరితోనైనా ఎంతవరకైనా పోరాడేందుకు సిద్ధమని చెప్పారు.మేం జగనన్న సైనికులం.. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఎవరమూ ఎలాంటి తప్పుచేయలేదని రోజా చెప్పారు. గతంలో పద్నాలుగేళ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏమీ చేయలేదని విమర్శించారు. మోసాలకు పాల్పడి, ఈవీఎంలను టాంపరింగ్ చేసి కూటమి అధికారంలోకి వచ్చిందని రోజా ఆరోపించారు. కూటమి ప్రభుత్వ హనీమూన్ కాలం అయిపోయిందని, ఇకపై ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలపై గట్టిగా ప్రశ్నిస్తామని హెచ్చరించారు. నీతిమాలిన రాజకీయాలను వైసీపీ నేతలు అందరమూ కలిసి ఎదుర్కొంటామని చెప్పారు. టీడీపీ నాయకుల ఒత్తిడికో, తప్పుడు ఆదేశాలకో లోబడి చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారులపై హెరాస్ మెంట్ కేసులు వేసి కోర్టులో నిలబెడతామని రోజా హెచ్చరించారు.

# క్యాబినెట్ సమావేశంలో 21 అంశాలపై చర్చించాం: మంత్రి పార్థసారథి

(మొదటి పేజీ తరువాయి)

10 జిల్లాల్లో వరద ప్రాంతాల్లో రుణాలను రీషెడ్యూల్ చేసేందుకు ఆమోదించినట్టు తెలిపారు. రూ.50 వరకు ఉన్న రుణాలపై స్టాంప్ డ్యూటీ మినహాయించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కోసం ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా రూ.1000 కోట్ల రుణానికి ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వడంపై కూడా నేటి మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపినట్టు మంత్రి పార్థసారథి వివరించారు. పోలవరం ఎడమ కాలువ రీ-టెండరింగ్ కు ఆమోదం లభించిందని, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు ఆమోదం లభించిందని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్టీపీసీ ద్వారా పెట్టే పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుదుత్పత్తి యూనిట్ల స్థాపనకు నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. 475 జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అందించే పథకానికి ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రలో 1.41 లక్షల మంది ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందుతుందని వివరించారు.హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదించిందని చెప్పారు. జర్మనీకి చెందిన కేఎఫ్ డబ్ల్యూ ద్వారా రూ.5 వేల కోట్ల రుణానికి కూడా మంత్రివర్గం అనుమతించిందని అన్నారు.

**గత ప్రభుత్వ చేతకానితనం వల్లే ఈ నష్టం: మంత్రి పార్థసారథి**

గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ను నిర్వీర్యం చేసిందని, తాము ఆ పథకాన్ని పునరుద్ధరిస్తామని మంత్రి పార్థసారథి వివరించారు. గత ప్రభుత్వం చేతకానితనం, దుష్పరిపాలన కారణంగా రాష్ట్రం ఎంత నష్టపోయిందో చెప్పడానికి ఈ జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ అని అన్నారు.ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని జల్ జీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం నిధులు జారీ చేసిందని, కొన్ని చిన్న రాష్ట్రాలు సైతం లక్ష కోట్ల నుంచి లక్షన్నర కోట్ల రూపాయల మేర పనులు చేశాయని వివరించారు. మనకంటే చిన్న రాష్ట్రం కేరళ రూ.70 వేల కోట్ల వరకు ప్రతిపాదనలు పంపిందని తెలిపారు. కానీ మన రాష్ట్రంలో రూ.26,804 కోట్లకు ప్రతిపాదనలు పంపి, అందులోనూ రూ.4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి పార్థసారథి ఆరోపించారు. ఇలాంటి నష్టాలు కోకొల్లలు అని విమర్శించారు. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా ప్రజలు పరిశుభ్రమైన తాగునీటికి దూరమయ్యారని వ్యాఖ్యానించారు.

# పారిశుధ్య కార్మికులకు రుణాలను అందజేయాలి

## సఫాయి కర్మచారిలకు జిల్లాలో అందుతున్న ప్రయోజనాల పట్ల సంతృప్తి ని వ్యక్తం చేసిన జాతీయ కమిషన్ సభ్యులు డా.వావా






**విజయనగరం,** (రాయల్ జర్నలిజం) సఫాయి కర్మచారి (పారిశుధ్య కార్మికులు) లకు అవసరమగు రుణాలను మంజూరు చేయాలని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డా.పి.పి. వావా అన్నారు. దరఖాస్తులను స్వయంగా తీసుకొని అధికారులే బ్యాంకులకు పంపాలని తెలిపారు. సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గురువారం జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు వావా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సఫాయి కర్మచారిలకు విధిగా పునరావాసం కల్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను వారికి అమలు చేయాలని, బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆయన ఆదేశించారు. బ్యాంకు రుణాలకు ష్యూరిటీలు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు అందుతున్న పథకాలను, సమాజిక, విద్యా, ఆర్థిక పరమైన స్థితిగతుల పై ఆరా తీశారు. వారికి అందుతున్న పలు రకాల సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, కారుణ్య నియామకాల పై అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సఫాయి కార్మికులకు అందుతున్న ప్రయోజనాల పై సంతృప్తిని వ్యక్తం చేశారు. సఫారీ కర్మచారి కుటుంబ సభ్యులకు వివిధ రంగాల్లో శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించాలని ఆయన చెప్పారు. సఫారీ కర్మచారి విధివశాత్తు మరణించినప్పుడు తక్షణం కుటుంబ సభ్యులకు ఉద్యోగాన్ని కల్పించాలని ఆయన అన్నారు. ఎట్టి జాప్యం ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. కార్మికులకు అవసరమగు దుస్తులు, బూట్లు, చేతి గ్లోవ్స్, నూనె తదితర సామాగ్రిని విధిగా అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. హెపటైటిస్ - బి వాక్సిన్ వేయించాలని, నిర్దేశిత సమయంలో వైద్య శిబిరాలను నిర్వహించి వైద్య పరీక్షలు




నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు అందవలసిన ప్రతి ప్రయోజనాన్ని విధిగా అందించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. పారిశుధ్య కార్మికుల ఆదాయాలకు అతీతంగా ప్రభుత్వం ఇళ్ళు, రేషన్ కార్డులను మంజూరు చేయాలని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో ముఖాముఖి మాట్లాడి వారికి అందుతున్న ప్రయోజనాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకముందు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ జిల్లా పరిస్థితిని, పారిశుధ్య కార్మికులు కల్పిస్తున్న వసతులను, ఇటీవల సన్మానించిన విధానాన్ని వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సౌమ్య లత, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి రామానందం, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యా శాఖ అధికారి మాణిక్యం నాయుడు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సుబ్రహ్మణ్యం, ఎస్.సి కార్పొరేషన్ ఈ.డి సుధారాణి, డి ఎం హెచ్ ఓ డా.భాస్కర రావు, విజయనగరం, రాజాం, బొబ్బిలి, నెలిమర్ల మున్సిపల్ కమిషనర్లు నల్లనయ్య, అప్పల నాయుడు, రామలక్ష్మి, అప్పల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 4న విశాఖ వేదికగా నావికాదళ విన్యాసాలు

### ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

### భాగస్వామ్యం కానున్న సీఎం చంద్రబాబు నాయుడు



**విశాఖపట్టణం**(రాయల్ జర్నలిజం) డిసెంబర్ 4న జరిగే నేవీ డేను పురస్కరించుకొని దానికి అనుబంధంగా జనవరి 4న విశాఖ వేదికగా నిర్వహించనున్న నావికాదళ విన్యాసాలకు పక్కా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి భాగస్వామ్యం కానున్నారని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధాన వేదిక సమీపంలో గ్రీన్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బంది రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ క్రమంలో అన్ని విభాగాల అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేసి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి సదుపాయం కల్పించాలని, వేడుకలను సౌకర్యవంతంగా వీక్షించేలా ఎక్కడికక్కడ ఎల్.ఈ.డి. స్క్రీన్లను ఏర్పాటు చేయాలన్నారు. జనవరి 4 సాయంత్రం ఆర్.కె. బీచ్ ప్రాంతంలో ఓపీ డెమో జరుగుతుందని, వాటితో పాటు లేజర్ షో, డ్రోన్ షో, నౌకల పైనుంచి విన్యాసాలు కూడా ఉంటాయని నేవీ అధికారులు పేర్కొన్నారు. జనవరి 02వ తేదీన ఫుల్ రిహార్సల్స్ జరుగుతాయని వెల్లడించారు. నేవీ తరఫున అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని, క్రంటోల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, డీసీపీ అజిత, కమాండర్లు వై.కె. కిషోర్, మనోజ్ కుమార్, లెఫ్టినెంట్ కమాండర్లు సంజీబ్ శరణ్, ఉజైర్ కుస్రో, డీఆర్వో బీహెచ్. భవానీ శంకర్, ఇతర విభాగాల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ

### పలు కీలక అంశాల పై చర్చ



**అమరావతి,**(రాయల్ జర్నలిజం) :ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పురపాలకశాఖ మంత్రి నారాయణతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుతో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డ్ నిర్వహణ, తదితర కీలక అంశాల పై అబ్దుల్ అజీజ్ చంద్రబాబు తో చర్చించారు. వక్ఫ్ బోర్డ్ నిర్వహణ తో కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అబ్దుల్ అజీజ్ కు చంద్రబాబు సూచించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎన్ ఎం డీ ఫరూక్ లతో భేటీ అయ్యారు.

# ఏపీ ఫైబర్ నెట్‌ను అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా చర్యలు

అని ఎపి ఫైబర్ నెట్ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో ఉన్న ఫైబర్ నెట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ఫైబర్ నెట్ వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇంటర్నెట్ నెట్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వాటి ఫలాలను ప్రజలు, ఉద్యోగులు చూశారన్నారు.. 2019 నాటికి పది లక్షల కనెక్షన్లు ఉండగా 2024 నాటికి కేవలం ఐదు లక్షల కనెక్షన్లు కు పడిపోయాయన్నారు. పది రెట్లు పెరగాల్సిన కనెక్షన్లు సగానికి తగ్గి దివాళా అంచుకి సంస్థ ను తెచ్చారన్నారు. ఇంతమంది ఉన్నా ఎందుకు కనెక్షన్లు తగ్గాయో అర్థం కావడం లేదన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలంలో 108 మంది ఉద్యోగుల కి నెలకు రూ. 40 లక్షలు చెల్లించగా గత ప్రభుత్వం లో 1,360 మంది ఉద్యోగులకు నెలకు రూ. 4 కోట్లు చెల్లించారన్నారు. గతంలో జీతాలపై చేస్తున్న ఖర్చు 10 రెట్లు పెరిగాయన్నారు. ఈ ఐదేళ్లల్లో ఫైబర్ నెట్ సేవలను నిర్వీర్యం చేశారన్నారు..

పురోగమనం లేకపోగా తిరోగమనం దిశగా గత పాలకలు ఫైబర్ నెట్ సంస్థ ను మార్చారన్నారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రభుత్వ కార్పొరేట్ ఆఫీసులో ఒక పద్ధతి అనేది లేకుండా గతంలో సంస్థను నడిపారన్నారు.. ఐదేళ్లల్లో జరిగిన అవినీతి పై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. నివేదిక వచ్చిన పిదప పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. గతంలో కేబుల్ ఆపరేటర్లను ఇబ్బందులకు గురి చేసినట్లు అంతేకాకుండా వారి నుంచి డబ్బులు కూడా వసూలు చేసి కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. రూ. 1,262 కోట్ల అప్పు నేడు ఫైబర్ నెట్




సంస్థ పై ఉందని, ఆదాయం వచ్చే సంస్థ ను కూడా అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. ఫైబర్ నెట్ సంస్థను 2016 లో రూ. 3,580 కోట్ల తో అన్ని విధాలా ఏర్పాటు చేసి మొదలు పెట్టారన్నారు. అంతా సిద్ధం చేసిన సంస్థ కు గత పభుత్వ హయాంలో రూ. 6,800 కోట్ల రెట్టింపు ఖర్చు చేశారన్నారు. అన్ని విధాలా నెలకొల్పిన సంస్థ కు ఇన్ని వేల కోట్లు ఎలా ఖర్చు చేశారన్నారు. కేవలం మెయింటెనెన్స్ కు అన్ని వేల కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియడం లేదన్నారు. అన్ని విషయాలపై విచారణ జరుగుతుందన్నారు.

నియామక పత్రాలు లేకుండా ఫైబర్ నెట్ సంస్థ లో ఉద్యోగాలు ఇచ్చారని, వారు ఎక్కడ పనిచేస్తున్నారో తెలయకుండా ఉందని, ఒక్క వాట్సప్ మెసేజ్ తో ఉద్యోగం, వేల రూపాయలు జీతం ఇచ్చారన్నారు. ఇలా వేలాది మందికి ఉద్యోగాలు కల్పించారని, వీరంతా వేరే చోట పనిచేస్తూ, సంస్థలో మాత్రం జీతాలు తీసుకున్నారన్నారు. విచారణ మొత్తం పూర్తి అయ్యాక గత ప్రభుత్వం చేసిన అవకతవకల మొత్తాన్ని బయట పెడతామన్నారు. కేబుల్ ఆపరేటర్ లను స్థానికంగా ఉన్న విద్యుత్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, పోల్ కి వైర్లు ఉంటే తొలగించడం సరి కాదని, మీకు ఇబ్బంది ఉంటే మా దృష్టి కి తీసుకురమ్మని, ఇటువంటి చర్యలు చేయవద్దని విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నామన్నారు. అనేక ఆరోపణలు వచ్చిన ఓ మహిళా ఉద్యోగినిని ఉద్యోగం నుంచి తొలగించామన్నారు.

గతంలో వ్యూహం సినిమాకు 2.15 కోట్లు సంస్థ తరపున చెల్లించారన్నారు. వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా సంస్థతో ఒప్పందం జరిగిందన్నారు. ఆ సినిమాకి 1863 వ్యూస్ మాత్రమే రాగా అంటే ఒక్కో వ్యూస్ కి 11 వేలు చెల్లించినట్లు అయ్యిందన్నారు. ఇలా అనేక అవకతవకలు జరిగాయని నిర్ధారణ అయ్యిందన్నారు. గతంలో అక్రమంగా ఎంపిక చేసిన వారిని పూర్తిగా తొలగిస్తామని, పూర్తి పారదర్శకంగా నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. కేబుల్ ఆపరేటర్ లతో సమావేశాలు పెట్టి ఫైబర్ నెట్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. స్టేట్ ఫైబర్ నెట్ కనెక్షన్లను రెండేళ్లలో 50 లక్షలకు పెంచుతామన్నారు.

# ధాన్యం కొనుగోలుకు గోనెసంచుల కొరతలేదు

### జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి



**ఏలూరు**(రాయల్ జర్నలిజం) ఖరీఫ్ పంట ధాన్యం కొనుగోలుకు గోనెసంచుల కొరతలేదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ అదేశాల మేరకు ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనే సంచులను ముందుగానే మండల ప్రధాన కార్యాలయాలయందు ఉంచడమైనదన్నారు. ధాన్యం కొనుగోలుకు ముందుగానే రైస్ మిల్లులు వద్ద గోనె సంచుల నాణ్యతను తనిఖీ చేయించి, ధాన్యం ముందుగా వచ్చే మండలములో ప్రతి ఒక్క రైతు అవసరార్ధం రైతు సేవా కేంద్రాల్లో, యంపిఎఫ్ సి గోదాములలో 42 లక్షల గోనెసంచులను అందుబాటులో ఉంచడమైనదన్నారు. తద్వారా ఖరీఫ్ ధాన్యము కొనుగోలుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసి యున్నామన్నారు. గోనె సంచులు పంపినప్పుడు రైస్ మిల్లు వద్ద మొదటి స్థాయి లోను మరియు రైతు సేవా కేంద్రము వద్ద 2వ స్థాయిలో గోనె సంచుల నాణ్యత ను పరీక్షించి పంపడం జరిగిందన్నారు. చినిగిన గోనె సంచులు పంపినట్లు గ్రామ , మండల స్థాయిలో ఎటువంటి పిర్యాదు అందలేదని, పొరపాటున చిరిగిన గోనె సంచులు అందినట్లు రైతులు తెలిపినచో వాటి స్థానంలో మంచి(ఎటువంటి చిరుగులు లేని) గోనె సంచులు పంపి రైతులకు ఏటువంటి అసౌకర్యము కలుగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చిరిగిన గోనె సంచులు రైతులకు ఇస్తే సంభంధిత రైస్ మిల్లు/ రైతు సేవా కెంద్రము సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏలూరు జిల్లా లో 3.4 లక్షల టన్నుల ధాన్యము కొనుగోలు గాను 85 లక్షల సంచులు అవసరం కాగా ఈనాటి వరకు 78.28 లక్షల గోనె సంచులను ముందస్తుగా పంపిణీ చేశామన్నారు. ఇప్పటి వరకు 64,61,500 గోనె సంచులను 2,61,300.840 టన్నుల ధాన్యము కొనుగోలుకు వినియోగించగా, ఇంకా 13,66,910 గోనే సంచులు రైతు సేవా కేంద్రాలలో ధాన్యము కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ధాన్యం కొనుగోలు విషయములో రైతులకు ఎటువంటి ఇబ్బందుల ఉన్నా జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ (కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584, మరియు టోల్ ఫ్రీ 18004256453) ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు.

# అన్న క్యాంటీన్ లను ప్రతిరోజు పర్యవేక్షించండి : అదనపు కమిషనర్ నందన్

**నెల్లూరు** ,(రాయల్ జర్నలిజం) నెల్లూరు నగరపాలక సంస్థ మరియు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను సచివాలయ మహిళా ప్రొటెక్షన్, ఆమెనిటీస్ కార్యదర్శులు ప్రతిరోజు పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ నందన్ ఆదేశించారు. హారనాధపురం కూడలిలోని అన్న క్యాంటీన్ ను అదనపు కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లో క్యాంటీన్ ప్రజలకు అందుతున్న భోజన నాణ్యత, తాగునీరు, వంటశాల నిర్వహణ తదితర అంశాలను అదనపు కమిషనర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు ప్రతిరోజు తనిఖీ చేసి నాణ్యత, మోతాదు తదితర అంశాలను క్రమం తప్పకుండా, క్రుణంగా పరిశీలించి నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేయాలని ఆదేశించారు.



# ఏపీలో మరో కొత్త రైల్వే లైన్.. ఈ రూట్‌లోనే, భూసేకరణకు ఉత్తర్వులు జారీ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కొత్త రైల్వే లైన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఎర్రుపాలెం-నంబూరుల మధ్య నిర్మిస్తున్న అమరావతి రైల్వేలైన్ భూసేకరణ పనులకు ముందడుగు పడింది. ఈ మేరకు కేంద్రం భూ సేకరణకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో మొత్తం 297.49 ఎకరాల భూసేకరణ కోసం బుధవారం నోటిఫికేషన్ జారీ అయ్యింది.ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వే లైన్‌కు సంబంధించి పనులు వేగవంతం అవుతున్నాయి. రాష్ట్ర రాజధానికి కీలకమైన నూతన రైలు మార్గానికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ఎర్రుపాలెం-నంబూరు (అమరావతి రైల్వేలైన్‌కు) మార్గానికి సంబంధించి.. కేంద్రం తాజాగా భూ సేకరకణ ప్రతిపాదనలకు గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఒకవేళ ప్రతిపాదించిన మార్గంలో భూ సేకరణకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే.. జనవరి 16లోపు తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు. ఒకవేళ ఈ భూ సేకరణపై అభ్యంతరాలతో పాటుగా సలహాలు, సూచనలు ఉన్నవారు కూడా తెలియజేయొచ్చు. ఈ మేరకు నెలలోపు నందిగామ ఆర్డీవోను కలిసి లిఖితపూర్వకంగా వినతిపత్రాలను సమర్పించాలన్నారు అధికారులు. ఈ వినతులపై సదరు అధికారి సంబంధిత వ్యక్తుల వాదనలను విన్న తర్వాతే తగిన విధంగా నిర్ణయం తీసుకుంటారన్నారు.ఈ కొత్త రైలు మార్గం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు నిర్మించడానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నూతన రైల్వే లైన్‌కు సంబంధించి.. ఎన్టీఆర్ జిల్లా నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో భూ సేకరణ చేపట్టనున్నారు. ఈ నూతన రైలు మార్గం కోసం 297.499 ఎకరాలను సేకరించేందుకు కేంద్రం ఈ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. కంచికచర్ల మండలం పరిటాలలో 72.42 ఎకరాలు, వీరులపాడు మండలం పెద్దాపురంలో 50.92 ఎకరాలు, కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో 50.49 ఎకరాలు, అల్లూరులో 43.15 ఎకరాలు, జుజ్జూరులో 28.89 ఎకరాలు, చెన్నారావు పాలెంలో 26.45 ఎకరాలు, నరసింహారావుపాలెంలో 17.44 ఎకరాలు, గూడెం మాధవరంలో 7.71 ఎకరాల చొప్పున భూ సేకరణ కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు అధికారులు.ఎర్రుపాలెం-నంబూరు రైలు మార్గంలో ప్రతిపాదించిన భూముల్లో నూటికి 99 శాతానికిపైగా ప్రైవేటు భూములు ఉన్నాయి.. ప్రభుత్వ భూములు చాలా తక్కువని చెబుతున్నారు అధికారులు. అలాగే దేవాదాయశాఖకు సంబంధించిన భూములు కూడా ఉన్నాయి. కొన్ని పంచాయతీల పరిధిలో స్వల్పంగా పుంత, పీడబ్ల్యూడీ కెనాల్, వాగు, ఇళ్ల స్థలాలు ఉన్నట్లు గుర్తించారు అధికారులు. అయితే ఈ రైలు మార్గం పరిటాల మీదుగా వస్తుంది.. ఆ ఊరిలో సర్వే నెంబర్ 8లో సుమారు 3 ఎకరాల వరకు కోర్టు కేసులో ఉన్న భూముల కూడా సేకరణలో ఉన్నాయంటున్నారు. కాకపోతే ఈ భూములు కోర్టు కేసులో ఉండటంతో సేకరణ ఇబ్బందే అంటున్నారు. ఈ భూములకు సంబంధించి కోర్టు కేసులు తేలితేనే సేకరించేందుకు అవకాశం ఉంటుంది. అంతేకాదు పరిటాలలోనే సర్వే నెంబర్ 13లో నేషనల్ హైవేకు సంబంధించిన భూమిలో 82 సెంట్ల మేర భూమిని కూడా కోల్పోవాలి. కొన్ని చోట్ల భూ సేకరణలో డొంకలు ఉన్నాయి.. అలాగే ఒకటి రెండు ప్రాంతాల్లో అసైన్డ్ భూముల్ని కూడా తీసుకోవాల్సిన పరిస్థితి.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి ముహుర్తం ఫిక్స్.. ఆ రోజే..

హైదరాబాద్ : భాగ్యనగరంలో మరో రైల్వేస్టేషన్ అందుబాటులోకి రానుంది. డిసెంబర్ 28వ తేదీన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం కానుంది. కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి చేతుల మీదుగా చర్లపల్లి రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవం జరగనుంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని రైల్వే స్టేషన్లపై ఒత్తిడి తగ్గించేందుకు అత్యాధునిక సదుపాయాలతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ అభివృద్ధి చేశారు. ఇది పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాక దూరప్రాంతాలకు వెళ్లే అనేక రైళ్లు ఇక్కడి నుంచే నడపనున్నారు. అత్యాధునిక సౌకర్యాలతో ఎయిర్ పోర్టు తరహాలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ అభివృద్ధి చేశారు.విశ్వనగరం హైదరాబాద్ సిగలో మరో మణిహారం చేరేందుకు ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 28వ తేదీన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం కానుంది. రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మరో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా డిసెంబర్ 28న చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం కానుంది. సుమారుగా రూ.430 కోట్ల వ్యయంతో అత్యంత ప్రతిష్టాకంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు చేపట్టారు. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి వంటి ప్రధాన రైల్వే స్టేషన్ల ద్వారా ప్రయాణికుల రాకపోకలు పెరిగాయి. మహానగరం విస్తరిస్తున్న కొద్దీ వచ్చే రైళ్లు, ప్రయాణికుల రాకపోకలతో ప్రధాన రైల్వేస్టేషన్‌లపై ఒత్తిడి నెలకొంటోంది. ఈ నేపథ్యంలోనే వీటిపై ఒత్తిడి తగ్గించాలనే ఉద్దేశంతో శివారు ప్రాంతంలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ఏర్పాటు చేశారు.చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రత్యేకతల విషయానికి వస్తే.. ఇందులో మొత్తం ఆరు ఎస్కలేటర్లు ఉన్నాయి. ఏడు లిఫ్టులు ఏర్పాటు చేశారు. పురుషులు, మహిళలు కూర్చునేలా వేర్వేరుగా వెయిటింగ్ హాళ్లు నిర్మించారు. అలాగే ఓ వెయిటింగ్ ఏరియా కూడా ఉంది. ఇక చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో మొత్తం ఆరు బుకింగ్ కౌంటర్లు ఉన్నాయి. అలాగే టెర్మినల్‌లోని మొదటి అంతస్థులో కెఫెటేరియా, రెస్టారెంట్లతో పాటుగా రెస్ట్‌రూమ్స్ సౌకర్యాలు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎగ్జిక్యూటివ్ లాంజ్ ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రాకపోకలకు వీలుగా కాన్‌కోర్స్ నిర్మించారు. అలాగే చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో ప్రయాణికులకు ఫ్రీగా వైఫై సౌకర్యం కల్పించనున్నారు. టెర్మినల్ ముందు భాగంలో లైటింగ్ ఏర్పాటుచేశారు. మొత్తం రైల్వే స్టేషనా లేదా విమానాశ్రయమా అనే రీతిలో దీనిని రూపొందించారు.డిసెంబర్ 28వ తేదీ చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం కానుంది. కేంద్ర మంత్రులు దీనిని ప్రారంభించ నున్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇక్కడి నుంచి పలు రైలు సర్వీసులను నడిపే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఇప్పటికే నడుస్తున్న రైళ్లతో పాటుగా మరో 25 జతల రైళ్లు రాకపోకలు చర్లపల్లి రైల్వేస్టేషన్ మీదుగా రాకపోకలు సాగించనున్నాయి. అలాగే చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో పది కొత్త లైన్లు ఏర్పాటు చేశారు. దీంతో మొత్తం 19 లైన్ల సామర్థ్యం ఉంది. ప్రయాణికుల భద్రత కోసం అడుగడుగునా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

# అమరావతి పునఃనిర్మాణంపై చంద్రబాబు సర్కార్ ఫుల్ ఫోకస్.. పనులపై కీలక భేటీ..



అమరావతి : అమరావతి పునఃనిర్మాణం కోసం ఏపీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ప్రత్యేక ప్రణాళిక రూపొందించి పనులు స్పీడప్ చేస్తోంది. ఇందులో భాంగంగా రాజధానిలో చేపట్టాల్సిన పనులపై ఇవాళ ఏపీ కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకోనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం ఇవాళ జరగనుంది. సచివాలయంలో జరగనున్న ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనుంది మంత్రివర్గం. ముఖ్యంగా సీఆర్డీఏ ఆథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపిన రూ. 24,276 కోట్ల పనులకు పాలనపరమైన అనుమతులపై కేబినెట్‌లో చర్చ జరగనుంది. అలాగే విజయవాడ బుడమేరు ముంపు బాధితులకు రుణాల రీషెడ్యూల్ కోసం స్టాంప్ డ్యూటీ మినహాయింపు, పలు పరిశ్రమలకు భూ కేటాయింపుల లాంటి అంశాలు కూడా కేబినెట్‌లో చర్చకు రానున్నాయి.

**రూ. 24,276 కోట్ల పనులకు పాలనపరమైన ఆమోదం**

సీఎం చంద్రబాబు నేతృత్వంలో రెండు రోజుల క్రితమే జరిగిన సీఆర్డీఏ 43వ అథారిటీ సమావేశంలో ఆమోదించిన పలు నిర్ణయాలు కేబినెట్ ముందుకు రానున్నాయి. రాజధాని నిర్మాణం కోసం సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపిన ట్రంక్ రోడ్లు, లే అవుట్ లలో మౌలిక వసతులు కల్పన, ఐకానిక్ బిల్టింగ్ లకు సంబంధించి మొత్తం రూ. 24,276 కోట్ల పనులకు పాలనపరమైన ఆమోదం కోసం గురువారం మంత్రి వర్గం ముందుకు రానుంది. ఇందులో భాగంగా 103 ఎకరాల్లో 11.22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే అసెంబ్లీ భవనం నిర్మాణానికి అనుమతులు ఇవ్వనున్నారు.

**ఐదు టవర్లకు మొత్తంగా రూ.4,608 కోట్ల ఖర్చు**

20 లక్షల 32 వేల చదరపు అడుగులు విస్తీర్ణంలో 42.3 ఎకరాల్లో నిర్మించే హైకోర్టు భవనం నిర్మాణం కూడా మంత్రి వర్గం ఆమోదం కోసం రానుంది. 55 మీటర్లు ఎత్తులో నిర్మించే హైకోర్టు భవన నిర్మాణానికి రూ.1048 కోట్లు ఖర్చు కానుంది. వీటితో పాటు జీఏడీ టవర్, హెచ్‌ఓడీల టవర్లు మొత్తం ఐదింటిని నిర్మాణం చేయనున్నారు. అన్ని టవర్లు కలిసి 68 లక్షల 88 వేల 64 చదరపు విస్తీర్ణంలో నిర్మాణం చేపట్టను న్నారు. ఐదు టవర్ లకు గాను మొత్తంగా రూ. 4,608 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. అన్ని టెండర్ లను డిసెంబర్ నెలాఖరుకు ముగించి పనులు చేపట్టేలా కేబినెట్ లో ఆమోదం తెలియజేసే అవకాశం ఉంది. 2025 జనవరి నుంచి రాజధాని నిర్మాణాలు పూర్తి స్థాయిలో ప్రారంభం చేయాలన్న సీఆర్డీఏ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. మరోవైపు రెవెన్యూశాఖకు సంబంధించిన వివిధ ప్రతిపాదనలు కూడా కేబినెట్ ముందుకు రానున్నాయి. వీటితోపాటు మరి కొన్ని అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉంది.


# జగన్ మార్క్ రాజకీయం, ఆపరేషన్ కాంగ్రెస్ - షర్మిల "ఫిక్స్"..!




అమరావతి :ఏపీలో రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం జగన్ లక్ష్యంగా వ్యూహాలు అమలు చేస్తోంది. పీసీసీ చీఫ్ షర్మిల సైతం జగన్ నే టార్గెట్ చేస్తున్నారు. వైసీపీ నుంచి ముఖ్య నేతలు పార్టీ వీడుతున్న సమయంలో జగన్ తన మార్క్ రాజకీయం మొదలు పెట్టారు. తిరిగి జిల్లా ల పర్యటనలకు సిద్దమయ్యారు. ఇదే సమయంలో పార్టీ పరంగానూ కీలక నిర్ణయాలు తీసుకుంటు న్నారు. ఇక, షర్మిల లక్ష్యంగా జగన్ ఢిల్లీ కేంద్రంగా కొత్త రాజకీయం మొదలు పెట్టారు.జగన్ మంత్రాంగం: ఏపీలో ఓటమి తరువాత పలువురు ముఖ్య నేతలు వైసీపీని వీడారు. మరి కొంత మంది పార్టీకి వీడి కూటమి పార్టీల వైపు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి కావటంతో ప్రభుత్వం పైన జగన్ పోరుబాట ప్రారంభించారు. ఫలితాల తరువాత పార్టీ పరంగా జగన్ దిద్దుబాటు నిర్ణయాలు మొదలు పెట్టారు. పార్టీ నేతలతో వరుస సమావేశాలు... జిల్లాల్లోనే బస చేయాలని నిర్ణయించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ లో ఉన్న సీనియర్లను తన వైపు తిప్పుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. అందులో భాగంగా బెంగళూరు నుంచే ఢిల్లీ కేంద్రంగా కీలక మంత్రాంగం చేస్తున్నట్లు సమాచారం.

జగన్ కొత్త స్కెచ్ : కూటమి నేతలతో పాటుగా షర్మిల ప్రతీ సందర్భంలోనూ జగన్ టార్గెట్ గా వ్యవహరిస్తున్నారు. దీంతో కూటమితో పాటుగా షర్మిల పన జగన్ గురి పెట్టారు. కాంగ్రెస్ లోని సీనియర్లను వైసీపీలోకి వచ్చేలా పావులు కదుపుతున్నారు. ఇప్పటికే పీసీసీ చీఫ్ గా షర్మిల నాయకత్వం పైన కాంగ్రెస్ లోనే కొంత మంది సీనియర్లు వ్యతిరేక స్వరం వినిపిస్తున్నారు. పార్టీ నాయకత్వానికి ఫిర్యాదులు చేస్తున్నారు. షర్మిల పార్టీ బలోపేతం కంటే తన వ్యక్తిగత అంశాలు.. అన్న జగన్ తో విభేదాల కారణంగా.. ఎన్డీఏ కూటమి కంటే జగన్ పైన విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఫిర్యాదులు వెళ్లాయి. ఇదే సరైన సమయంగా భావిస్తున్న జగన్ కాంగ్రెస్ ముఖ్యులతో మంత్రాంగం ప్రారంభించారు.వైసీపీలోకి కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ లో తన తండ్రితో పని చేసి ప్రస్తుతం పార్టీలో పూర్తి స్థాయిలో కొనసాగలేని నేతలను తనతో కలిసి వచ్చేలా స్వయంగా మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే మాజీ మంత్రి శైలజానాధ్ కర్నూలు లో జగన్ ను కలిసారు. కర్నూలు లో వైసీపీ ప్రధాన కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి కూతురు వివాహ రిసెప్షన్‌కు వెళ్లారు అధినేత. వైసీపీ నేతలతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వాటిలో కాంగ్రెస్ మాజీ పీసీసీ చీఫ్ శైలజానాధ్ ఉన్నారు. శైలజానాధ్ తో పాటుగా ఎనిమిది మంది కాంగ్రెస్ సీనియర్లు వైసీపీలో చేరేందుకు రంగం సిద్దమనట్లు తెలుస్తోంది. ఎన్డీఏలోకి వెళ్లలేని ఈ నేతలు కాంగ్రెస్ లో షర్మిల నాయకత్వ ంలో కలిసి పని చేయలేక పోతున్నామని ఇప్పటికే పార్టీ హైకమాండ్ కు స్పష్టం చేసారు. దీంతో, జగన్ వీరి రాకతో తన పార్టీని బలోపేతం చేసుకోవటంతో పాటుగా షర్మిల పదవికి చెక్ పెట్టేలా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది.

# వైద్య రంగానికి చంద్రబాబు సమూల చికిత్స..!



అమరావతి :ఏపీలో కూటమి ప్రభుత్వం వైద్య రంగం పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. రాష్ట్రంలో అధునాతన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. అమరావతిలో ప్రఖ్యాత ఆస్పత్రుల ఏర్పాటు దిశగా కసరత్తు జరుగుతోంది. మంగళగిరి ఏయిమ్స్ కు దేశంలో మరెక్కడా లేని విధంగా వసతుల కల్పనకు నిర్ణయించారు. వైద్య విద్యలో సంస్కరణలతో పాటుగా సమూలంగా వైద్య రంగానికి చికిత్స చేసేందుకు చంద్రబాబు డిసైడ్ అయ్యారు.ఏపీలో వైద్య రంగంలో సంస్కరణల దిశగా చంద్రబాబు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ప్రధానం గా పేదలకు తక్కువ ధరలకే ఆధునిక వైద్యం అందించేందుకు ప్రణాళికలు ఖరారు దిశగా అడు గులు పడుతున్నాయి. రాజధాని అమరావతిని హెల్త్ హబ్ గా తీర్చి దిద్దాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా దేశంలోని ప్రఖ్యాత ఆస్పత్రులు అమరావతి లో ఏర్పాటు దిశగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళ్తున్నారు. టెక్నాలజీ వినియోగంతో వైద్య రంగంలో అద్భుతాలు సాధించేలా ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని నిర్ణించారు. రోగుల వద్దకే వైద్య సేవలు అందించే కొత్త విధానం తీసుకువచ్చేలా ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు.రోగులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఆస్పత్రులకు వెళ్లకుండా.. ఇళ్ల వద్దే వారికి వైద్య చికిత్స అందించేలా వైద్య రంగాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దేలా కార్యాచరణ ఉండాలని సీఎం చంద్రబాబు నిర్దేశించారు. మంగళగిరిలోని ఏయిమ్స్ కోసం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకు న్నారు. దేశంలో ఏ ఎయిమ్స్‌కూ లేని విధంగా మంగళగిరి ఎయిమ్స్‌కు మంచి వాతావరణంలో దాదాపు 183 ఎకరాలు ప్రభుత్వం కేటాయించింది. మరో పది ఎకరాల స్థలం కావాలని తాజాగా ఏయిమ్స్ డైరెక్టర్ అభ్యర్ధనకు చంద్రబాబు వెంటనే ఆమోదం తెలిపారు. కొలనుకొండ వద్ద పది ఎకరాల స్థలం కేటాయించేందుకు నిర్ణయించారు.ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీకి ఏయిమ్స్ మంజూరు అయింది. నాడు చంద్రబాబు సీఎం గా ఉన్న సమయంలోనే మంగళగిరిలో 960 పడకల సామర్థ్యం ఉన్న ఎయిమ్స్‌ను రూ.1,618 కోట్లతో నిర్మించారు. 2019 లో ప్రభుత్వం మారిన ఏయిమ్స్ కు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందలేదు. కనీసం..నీటి వసతి కూడా కల్పించలేదు. ఇప్పుడు తిరిగి చంద్రబాబు సీఎం అయిన తరువాత ఏయిమ్స్ కు పూర్తి సహకారం అందిస్తున్నారు. భవిష్యత్‌లో మరింతగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధమని ప్రకటించారు. ఏయిమ్స్ లో అధునాతన వైద్యం రూ 10 కే అందుబాటులోకి వచ్చింది. ఇప్పుడు 8వ స్థానంలో ఉన్న మంగళగిరి ఎయిమ్స్ మొదటిస్థానానికి రావాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం మరో పది ఎకరాలు కేటాయిస్తే ట్రామాకేర్ యూనిట్, మెడికల్ టెక్నాలజీ విభాగాలు ఏర్పాటు చేస్తామని ఏయిమ్స్ డైరెక్టర్ మాధవానంద కర్ వివరించారు. వెంటనే అంగీకరించిన ముఖ్యమంత్రి ఈ రోజు (గురువారం) జరుగుతున్న మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన పైన చర్చించనున్నారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి మంత్రి లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్నా రని, ఎయిమ్స్ అభివృద్ధిపై తనకు కూడా చాలా బాధ్యత ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించటమే తమ తొలి ప్రాధాన్యతగా చంద్రబాబు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీల గురించి గొప్పగా ప్రచారం చేసుకున్నా, సౌకర్యాలు లేవని గుర్తించిన చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు వాటి కల్పన పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది.ఇక, ఆరోగ్య శ్రీ అమలులోనూ సంస్కరణల దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. భీమా కంపెనీల ద్వారా పది లక్షల వరకు ఆరోగ్య భీమా అమలు కోసం కసరత్తు మొదలు పెట్టింది. ఇందు కోసం ఆరోగ్య శ్రీ సేవల్లోనూ మరిన్ని చేర్చే అంశం పైన అధ్యయనం మొదలు పెట్టింది. హెల్త్ యూనివ ర్సిటీకి తిరిగి ఎన్టీఆర్ పేరు ఖరారు చేయటంతో పాటుగా గత ప్రభుత్వ హయాంలో యూనివర్సి టీలో జరిగిన ఆర్ధిక అంశాల ను సరిదిద్దే కార్యక్రమం ప్రారంభించింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అమలు అవుతున్న వైద్య సేవలను మరింత బలోపేతం చేయటం పైన కసరత్తు చేస్తోంది. ఉద్యోగులు, జర్నలిస్టుల కు హెల్త్ కార్డుల ద్వారా ఆరోగ్య భీమా అందిస్తోంది. రానున్న రోజుల్లో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక నిర్ణయాలకు చంద్రబాబు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది.

# Preparations underway in Prayagraj for Mahakumbh 2025




Prime Minister Modi visits the Triveni Sangam, offers prayers and reviews the arrangements for the world's largest spiritual gatheringYear 2025 is going to witness the largest religious gathering of humanity at Prayagraj - Mahakumbh. The preparations are already in full swing. Prime Minister Narendra Modi reached the holy city of Prayagraj, the land of pilgrimage, to oversee preparations for the grand Mahakumbh. This becomes even more significant at the confluence of three holy rivers-Ganga, Yamuna, and the mythical Saraswati. At this Triveni Sangam, the auspicious gathering of saints and sages during Mahakumbh elevates it into a grand event. The significance of Mahakumbh lies in its occurrence every 12 years, an event described in depth in our religious texts and Puranas.According to the estimates of government of Uttar Pradesh, over 45 crore people will attend the Mahakumbh Mela 2025. This makes it the world's largest religious gathering. Though everybody would like to take a dip at Sangam, but there are other centre of attractions too.Among the ancient temples of Prayagraj, the Nag Vasuki Temple holds a special place. Worship of serpents or Nagas has been integral to Sanatan Dharma since ancient times. Among these, Vasuki, considered the king of serpents, is an essential figure. Vasuki Nag is also depicted as Lord Shiva's necklace.According to the legend of Samudra Manthan (churning of the ocean), Vasuki Nag was used as the rope during the churning of the ocean by gods and demons, with Mount Mandarachal serving as the churning rod. Vasuki Nag's body was injured during this process, and on Lord Vishnu's advice, he rested at Prayag and bathed at the Triveni Sangam to heal.It is believed that a visit to the Nag Vasuki Temple after a holy dip at Sangam completes the spiritual journey. This temple, located in the Daraganj area of Prayagraj along the Ganga River, has its roots in ancient mythology. A story mentions that King Divodas of Kashi performed penance to bring Lord Shiva to Varanasi, and Vasuki Nag was requested to stay in Prayagraj by the deities. Vasuki Nag agreed, stipulating that devotees must visit him after bathing at Sangam and worship him on Nag Panchami. The temple was subsequently established under divine guidance.Preparations for Mahakumbh 2025: The grand Mahakumbh, to be held from January 13 (Pausha Purnima) to February 26 (Maha Shivratri) next year, is being meticulously planned. Prime Minister Narendra Modi inaugurated projects worth Rs 5,500 crores aimed at improving pilgrim amenities and strengthening the city's infrastructure.

**Key projects include:**

1. Doubling and electrification of the Varanasi-Madhosingh-Prayagraj rail section, including a new rail bridge over the Ganga.
2. Construction of underpasses and overpasses to ease traffic.
3. Development of nine new ghats, 3,000 additional trains, 300 parks, and the planting of 300,000 trees over 4,000 hectares.While in Prayagraj PM Modi not only saw the preparation first hand but also performed rituals at the Sangam, prayed at the Akshay Vat tree, visited the reclining Hanuman Temple, and offered prayers at the Saraswati Koop. He also toured the Mahakumbh exhibition site. The Mahakumbh is expected to draw millions of pilgrims to the Sangam, where it is believed that a dip in the holy waters cleanses one of sins and leads to spiritual liberation (moksha). Apart from bathing rituals, devotees participate in prayers, discourses by saints, and spiritual enlightenment sessions.

# Prophecies, politics and progress

From hosting grand spiritual and political events to navigating economic growth and political turbulence, 2025 is poised to be a year of transformation and changeWhat does the crystal ball reveal about the upcoming year 2025? The predictions are a mixed bag. Nostradamus, the famous French astrologer and seer, has made significant predictions regarding global affairs and India's future for 2025. The 16th-century seer has predicted significant events that have shaped our world, from the COVID-19 pandemic to the moon landing, lending credibility and a sense of awe to his predictions. People today are trying to interpret the 16th-century seer's prophecy, impressed by his historical accuracy. Nostradamus has predicted that the ongoing Russia-Ukraine war may end in 2025.He warned that both nations could face climate change and floods. According to the New York Post, Turkey and France could significantly facilitate the peace process between Ukraine and Russia. Nostradamus also foretold an 'ancient plague' in England in 2025, indicating a resurgence of a historical disease and the resolution of Brazil's involvement in the Russia-Ukraine conflict and various natural disasters.Additionally, Nostradamus has predicted that the earth may be hit by a asteroid. He said 'From the cosmos, a fireball will rise, a harbinger of fate,' could engage us in potential future events with profound and concerning implications.As for India's future, the year begins with the 2025 Republic Day parade. The theme is 'Swarnim Bharat: Virasat aur Vikas. It is yet to be finalised who will be the chief guest. On the religious side, the next Maha Kumbh Mela will be held in Prayagraj, Uttar Pradesh, from January 13, 2025, to February 26, 2025. The Mela is a grand and holy spiritual gathering every 12 years at a rotating location. Millions of pilgrims rush to the venue to take the holy bath. In 2025, India will likely see fast economic growth, social challenges and new technology. The government is making significant improvements in technology education and renewable energy. These efforts and chances for economic development give a positive outlook for India's future prosperity. India is becoming more critical globally by working closely with other major economies in trade, defence, and climate efforts. This shows India's growing political power. At the domestic level, a critical issue facing the Opposition coalition, INDIA, is its cohesion. Already, some tensions have emerged. The Trinamool Congress and the Aam Aadmi Party (AAP) have distanced themselves from the alliance. The AAP plans to contest the Delhi Assembly elections independently.The cracks within were visible in the latest Haryana, Maharashtra, and Jharkhand Assembly polls. While the Congress has done poorly in Haryana and Maharashtra, it is in coalition in



Jharkhand with the JMM. The partners in the coalition are unhappy about the Congress's dismal performance. They are watching how Congress performs in the upcoming Delhi and Bihar polls scheduled for 2025.The upcoming Assembly polls will indicate the future of political realignment. Delhi will hold Assembly elections in February, with the BJP looking to unseat Aam Admi Party chief Arvind Kejriwal.The AAP has faced many challenges, including corruption allegations against several leaders in the recent past. As a tactic, the AAP has appointed Athishi as a temporary chief minister for the polls. The AAP and Congress were partners in the Lok Sabha elections. While AAP performed reasonably well, the Congress got no seats.Bihar will also have elections this year. It is politically a critical state. The ruling NDA, led by Chief Minister Nitish Kumar, may face intense competition from the Mahagath bandhan, headed by Rashtriya Janata Dal (RJD) leader Tejashwi Yadav. The BJP and the JD(U) are working to retain the state. Two political organisations—the Rashtriya Swayam Sevak Sangh (RSS) and the CPI—will celebrate their birth centenary. The RSS will complete 100 years in September, while the CPI will begin its centenary celebrations in December this year. With its ups and downs, the RSS has strongly influenced Indian politics and society now making it hard for future governments to weaken their power. At the same time, communist parties have less impact now, as right-wing parties are becoming more popular. On international affairs, India will hold the Quad Summit, originally scheduled to be held in New Delhi this September, which was relocated to New York due to a scheduling conflict among the attending leaders. Now, India will host the QUAD summit in 2025.The US President Trump will likely visit New Delhi for the summit, further revealing India's position in international affairs. Another important visit is that of Russian President Putin, in the first half of next year. The Kremlin has said it will set a date early next year. It will be Putin's first visit since the Ukraine conflict began. Overall 2025 will be a mixed year for India. The economy is progressing well, and foreign relations are stable, but the political situation remains unclear. By next year, Congress could recover, or the BJP and the regional satraps would have a further hold on the electorate.

# Five Terrorists Killed, Two Soldiers Injured As Encounter Breaks Out In J&K's Kulgam

Five terrorists were killed in an encounter with security forces in the Kulgam district of Jammu and Kashmir on Thursday, according to officials cited by news agency PTI.The gunfight began after security forces launched a cordon and search operation in the Kadder area of Behibagh in the district on Wednesday night, following intelligence reports about the presence of suspected terrorists. However, the operation escalated into an encounter when the terrorists opened fire on the security forces, who responded with gunfire."On 19 December 24, based on specific intelligence input regarding the presence of terrorists, a Joint Operation was launched by the Indian Army and Jammu and Kashmir Police at Kader, Kulgam. Suspicious activity was observed by vigilant troops and, when challenged, terrorists opened indiscriminate and heavy fire. Our troops effectively retaliated," said the Indian Army's Chinar Corps in a post on X.Earlier this month, a Lashkar-e-Taiba (LeT) terrorist, allegedly involved in a deadly attack at a tunnel construction site in central Kashmir's Gagangeer in October, was killed in a gunfight with security forces in a forest area near Srinagar.Seven unarmed individuals, including labourers and staff from a contractor working on a tunnel for the strategic Srinagar-Leh national highway, were killed when terrorists opened fire at the Gagangeer site in Gund after the workers returned to the campsite in the evening.This attack marked the deadliest assault on civilians in Jammu and Kashmir since the June 9 incident in Reasi, when nine pilgrims died after the bus they were travelling in plunged into a valley after coming under gunfire from terrorists.On November 23, Baramulla Police, in a joint operation with security forces, dismantled a terror hideout in the Kunzer area of Baramulla district.On November 9, another joint operation was launched by the Army and Jammu and Kashmir Police in the Rajpura area of Sopore, Baramulla, based on specific intelligence regarding the presence of terrorists.



# Is Railways Planning To Give Free Train Tickets For Mahakumbh Pilgrims? Here's The Truth



The Indian Railways has dismissed reports claiming it plans to offer free train travel for pilgrims attending the Mahakumbh 2025 in Prayagraj, Uttar Pradesh. In a statement released on Wednesday, December 18, the Ministry of Railways categorically labeled such claims as "entirely baseless and misleading."The clarification comes amid widespread speculation that passengers traveling short distances (200-250 km) from Prayagraj after attending the Kumbh Mela might be allowed to travel without tickets. Some reports also suggested that passengers traveling longer distances would be permitted to buy tickets onboard from ticket examiners without penalties due to overcrowding.

Free Train Tickets For Mahakumbh Travellers

"There are no provisions for free travel during the Mahakumbh Mela or any other occasion," the ministry asserted. It also emphasized that traveling without a valid ticket is strictly prohibited under Indian Railways regulations and constitutes a punishable offense.\

Clarification from the Railways

In a statement released on Wednesday, December 18, the Railways clarified:

No Free Travel: Reports suggesting free train travel for pilgrims during the Mahakumbh are unfounded.

Ticket Validity: Traveling without a valid ticket remains strictly prohibited and is punishable under Indian Railways regulations.Commitment to Services: Indian Railways is committed to ensuring smooth travel for all passengers and has no plans to waive ticket requirements.The Mahakumbh, a 45-day spiritual event scheduled from January 13 to February 26, 2025, is expected to draw millions of devotees from across the country. To handle the anticipated influx, the Uttar Pradesh government has allocated ?5,000 crore for the event, while Indian Railways has announced comprehensive arrangements to ensure smooth travel.

Preparations for Mahakumbh 2025

The Mahakumbh, scheduled from January 13 to February 26, 2025, is expected to attract millions of pilgrims. To accommodate the daily influx of nearly 5 lakh passengers:

Special Trains: 3,000 special trains will operate to manage the surge.Infrastructure Upgrades: Measures include additional ticket counters, holding areas, and other passenger amenities.Approximately 3,000 special trains will operate during the Mahakumbh to cater to the movement of nearly 5 lakh passengers daily in general coaches. The Railways is also setting up special holding areas, additional ticket counters, and other necessary facilities to manage the massive crowd.The ministry reiterated its commitment to providing seamless travel for all attendees but stressed that all passengers must carry valid tickets. It urged the public to disregard any misleading information suggesting otherwise.The Mahakumbh 2025 promises to be a significant logistical challenge for Indian Railways, but officials remain confident in their preparations to meet the demands of this monumental event.

# Rahul Gandhi Responds To BJP MP Getting Injured In Parliament



Tensions erupted in Parliament on Thursday after BJP MP Pratap Chandra Sarangi sustained injuries during a protest over Union Home Minister Amit Shah's comments on Dr. BR Ambedkar. Sarangi claimed that the Leader of the Opposition in the Lok Sabha, Rahul Gandhi, pushed another MP, causing them to fall onto him."I was standing near the stairs when Rahul Gandhi came and pushed an MP, who then fell on me," Sarangi said, adding that this resulted in him falling as well.In response, Rahul Gandhi defended his actions, stating that he was at the entrance where BJP MPs were blocking his path. "They were pushing me and threatening me, trying to push me," he said.This altercation occurred amidst a heated political drama in Parliament, with both BJP and INDIA bloc MPs protesting and attacking each other over the Ambedkar issue. Acknowledging the incident, Gandhi said that it was his right to enter Parliament and that BJP MPs were trying to prevent him from doing so."This might be on your camera. I was trying to go inside through the Parliament entrance, and BJP MPs were trying to stop me, push me, and threaten me. So this happened... Yes, this has happened (Mallikarjun Kharge being pushed). But we do not get affected by jostling. This is the entrance, and we have the right to go in. BJP MPs were trying to stop us from going in... The central issue is that they are attacking the Constitution and insulting the memory of Ambedkar ji," he explained.Union Minister Kiren Rijiju condemned Rahul Gandhi's actions, saying, "Parliament is not a wrestling platform. Rahul Gandhi should not show his strength against MPs."Meanwhile, the BJP is reviewing footage related to the incident involving Pratap Sarangi to verify the allegations that Rahul Gandhi pushed the BJP MP. If evidence of this is found, the BJP may file an FIR against Gandhi, reported India Today.After the incident, Rahul Gandhi approached Pratap Sarangi, who was receiving medical attention. As Gandhi neared Sarangi, BJP MPs shouted, "Don't you feel shame? You are engaging in rowdyism." In response, Rahul Gandhi was seen arguing with BJP leaders before leaving the scene.

# Ambedkar Row Intensifies: BJP MP Pratap Sarangi Injured, Accuses Rahul Gandhi Of 'Pushing' Him


Amid a confrontation between Congress and the Bharatiya Janata Party (BJP) on the Parliament premises over the Ambedkar row, BJP MP Pratap Chandra Sarangi reportedly sustained minor head injuries.Sarangi claimed that Congress leader Rahul Gandhi pushed an MP, who then fell on him, causing his injuries.Sources suggest that the BJP intends to file a police complaint over the altercation, which occurred when the protesting INDIA bloc and BJP MPs came face to face near Makar Dwar.Following the incident, a BJP MP confronted Rahul Gandhi, saying, "Have you no shame? Look what you've done. You've pushed him." Rahul Gandhi responded, "He pushed me." This led BJP leaders to accuse him of "gundagardi karte ho" (acting like a goon).Meanwhile, Sarangi, who was injured, was taken to RML Hospital, where several top ministers and political leaders, including Piyush Goyal and Prahlad Joshi, visited him.

**What Rahul Gandhi Said**

In response to the allegations, Lok Sabha Leader of Opposition Rahul Gandhi stated, "BJP MP pushed me and threatened me while I was trying to enter Parliament. They were stopping me."Gandhi also claimed that Congress President Mallikarjun Kharge was pushed as well. "This might be on your camera. I was trying to go inside through the Parliament entrance, but BJP MPs were trying to stop me, push me, and threaten me. This has happened... Yes, this has happened (Mallikarjun Kharge being pushed). But we do not get affected by jostling. This is the entrance, and we have the right to go in. BJP MPs were trying to stop us from going in," Gandhi told reporters.He emphasised that the main issue was the BJP attacking the Constitution and insulting the legacy of Ambedkar.Parliamentary privilege in India grants several rights outlined in the Constitution, including freedom of speech within Parliament, immunity from legal proceedings for anything said or voted in Parliament, and protection for publishing official parliamentary reports.Courts cannot question parliamentary proceedings over procedural issues, nor can they intervene in Parliament's condu ct.Additionally, members are protected from civil or criminal action for reporting parliamentary proceedings unless done with malicious intent. Obstructing or assaulting a member while performing their duties is considered a breach of privilege and contempt of the House.If found guilty, Rahul Gandhi could lose his membership in Parliament, though the Speaker will make the final decision.









# ఇంతకీ వీరిలో మెగాస్టార్ నెక్ట్స్ మూవీ ఎవరితో..?



'భోళా శంకర్' సినిమా డిజాస్టర్ గా మారడంతో మెగాస్టార్ చిరంజీవి ఆలోచనా విధానం పూర్తిగా మారినట్లు కనిపిస్తోంది. రొటీన్ మాస్ మసాలా సినిమాలు తీసే సీనియర్ దర్శకులను పూర్తిగా పక్కన పెట్టి, సరికొత్త ఐడియాలతో వచ్చే నవతరం దర్శకులతో వర్క్ చేయడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ఇప్పటికే వశిష్ఠ డైరెక్షన్ లో 'విశ్వంభర' మూవీ చేస్తున్న చిరు.. మరికొంతమంది డైరెక్టర్లను లైన్‌లో పెట్టారు. ఈ క్రమంలో బాబీతో ఓ సినిమా చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.చిరంజీవి, డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్ లో వచ్చిన చిత్రం "వాల్తేరు వీరయ్య". 2023 సంక్రాంతికి విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఘన విజయం సాధించింది. మెగాస్టార్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. అలాంటి విజయాన్ని అందించిన బాబీతో చిరు మరో సినిమా చేయనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే దర్శకుడు ఓ స్టోరీ రెడీ చేసుకున్నారని, లైన్ గా చెబితే చిరంజీవి సైడ్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిందని అనుకుంటున్నారు. ఇదే నిజమైతే ఈ కాంబో వెంటనే సెట్స్ మీదకు వెళ్లడం కష్టమేనని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు.'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో చిరంజీవి ఇటీవలే ఓ సినిమాని అధికారికంగా ప్రకటించారు. హీరో నాని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. నానితో శ్రీకాంత్ చేస్తున్న 'పారడైజ్' సినిమా పూర్తయిన వెంటనే, మెగా మాస్ ప్రాజెక్ట్ పనులు మొదలవుతాయి. దీంతో పాటుగా స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో ఓ సినిమా చేయడానికి చిరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కొత్త ఏడాది ప్రారంభంలో దీనికి సంబంధించిన అనౌన్స్ మెంట్ వచ్చే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం అనిల్ డైరెక్ట్ చేస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా రిలీజైన తర్వాత చిరంజీవి ప్రాజెక్ట్ మీద దృష్టి పెట్టనున్నారు.మరోవైపు బాబీ ఇప్పుడు 'డాకు మహారాజ్' సినిమాతో బిజీగా ఉన్నారు. ఇది కూడా సంక్రాంతికే విడుదల కానుంది. బాబీ దీని తర్వాత చిరంజీవి సినిమా స్క్రిప్టు మీద వర్క్ చేస్తాడని టాక్ నడుస్తోంది. శ్రీకాంత్ ఓదెల, అనిల్ రావిపూడి సినిమాల్లో చిరు ఏది ముందుగా సెట్స్ పైకి తీసుకెళ్తారనేది ఇంకా క్లారిటీ రాలేదు. ఇప్పుడు బాబీ కూడా లైన్ లో ఉన్నాడని అంటున్నారు. ఒకవేళ శ్రీకాంత్ 'పారడైజ్' సినిమా కంప్లీట్ అవ్వడానికి టైమ్ పడితే, వీలైనంత ఫాస్ట్ గా సినిమాని పూర్తి చేసే అనిల్ తో వెళ్లే అవకాశం ఉంది. ఆ తర్వాత శ్రీకాంత్, బాబీలతో ప్యారలల్ గా పని చేసే అవకాశాలు కూడా ఉన్నాయి.అయితే 'విశ్వంభర' సినిమా ఫలితాన్ని బట్టి కూడా చిరంజీవి ప్రాధాన్యతా క్రమం మారినా మారొచ్చనే కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. ఏదేమైనా మెగాస్టార్ ఇలా వరుసగా సినిమాలు చేస్తారని తెలియడంతో అభిమానులు ఖుషీగా ఉన్నారు. ఏది ఎప్పుడు సెట్స్ మీదకు వెళ్లినా, బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్టయితే అదే చాలని అభిప్రాయ పడుతున్నారు. ఔట్ డేటెడ్ డైరెక్టర్స్ తో కాకుండా యంగ్ డైరక్టర్స్ తో చిరు చేతులు కలపడం సంతోషించదగ్గ విషయమని అంటున్నారు.

# ప్రపంచ క్రికెట్‌లో క్యారమ్ బౌలర్.. ఒకే ఒక్కడు



భారత జట్టు స్టార్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అన్ని ఫార్మట్ల నుంచి తప్పుకొంటోన్నాడు. ఐపీఎల్ వంటి టోర్నమెంట్లకు అందుబాటులో ఉంటానని వెల్లడించాడు.బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియంలో ఆస్ట్రేలియాతో మూడో టెస్ట్ ముగిసిన తరువాత ఏర్పాటైన పోస్ట్ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కేప్టెన్ రోహిత్ శర్మతో కలిసి పాల్గొన్నాడు రవి అశ్విన్. ఈ సందర్భంగా తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. అయిదు మ్యాచ్‌లో బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో అడిలైడ్‌లో జరిగిన రెండో గేమ్ మాత్రమే ఆడాడీ స్టార్ స్పిన్ బౌలర్.ఈ మ్యాచ్‌లో అతను విఫలం అయ్యాడు. ఒకే ఒక్క వికెట్ పడగొట్టాడు. ఆ టెస్ట్‌ను ఓడిపోయింది టీమిండియా. ఫలితంగా మూడో టెస్ట్ మ్యాచ్ కోసం తుదిజట్టులోకి ఎంపిక కాలేకపోయాడు. అతని స్థానంలో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రీప్లేస్ అయ్యాడు. మూడో టెస్ట్‌లో రవీంద్ర జడేజా బ్యాటింగ్‌లో రాణించిన నేపథ్యంలో నెక్ట్స్ గేమ్‌కు రవిచంద్రన్ అశ్విన్‌కు చోటు దక్కడంపై అనుమానాలు వ్యక్తమౌతోన్నాయి.ఈ పరిస్థితుల మధ్య రవి అశ్విన్ రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పోస్ట్ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్ సందర్భంగా భావోద్వేగుడయ్యాడు. భారత క్రికెటర్‌గా ఇదే తన చివరి రోజు అని ప్రకటించాడు. దీనిపై విలేకరుల నుంచి ఎదురైన ప్రశ్నలకు సమాధానాలను ఇవ్వడానికి నిరాకరించాడు.టీమిండియా తరఫున టెస్టుల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన రెండో బౌలర్ రవి అశ్విన్. ఇప్పటివరకు 106 టెస్ట్ మ్యాచ్‌లను ఆడిన ఈ తమిళనాడు బౌలర్.. 537 వికెట్లు పడగొట్టాడు. అతని కంటే ముందు కర్ణాటకకు చెందిన అనిల్ కుంబ్లే ఉన్నాడు. కుంబ్లే టెస్టుల్లో మొత్తం 619 వికెట్లు కూల్చాడు.ఆధునిక క్రికెట్‌లో క్యారమ్ బౌలర్‌గా పేరు తెచ్చుకున్న ఒకే ఒక్కడు రవి అశ్విన్. క్యారమ్ బోర్డుపై స్ట్రైకర్‌ను ఏ రకంగా కొడతామో.. ఆ రకంగా బంతులను సంధించడంలో దిట్ట. చూపుడు వేలితో బంతులను గింగిరాలు తిప్పగలడంలో నేర్పరి. ఈ తరహా బంతులను అతి కొద్ది మాత్రమే సంధించగలరు.సమకాలిక క్రికెట్‌లో శ్రీలంకకు చెందిన స్పిన్ బౌలర్ మహీష్ తీక్షణ ఒక్కడే అలాంటి బంతులను వేయగలడు. వీళ్లిద్దరి కంటే ముందు శ్రీలంకకే చెందిన మిస్టరీ స్పిన్ బౌలర్ అజంత మెండిస్, రంగన హెరాత్, ఆస్ట్రేలియా మాజీలు జాక్ ఇవర్సన్, జాన్ గ్లీసన్.. మాత్రమే క్యారమ్ బౌలర్లుగా పేరు తెచ్చుకున్నారు.

# ఇండియా అంటే చాలు.. రెచ్చిపోతాడీ కావ్యా పాప ఫేవరెట్ ప్లేయర్: ఇంకో సెంచరీ

బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లోని ప్రతిష్ఠాత్మక గబ్బా స్టేడియంలో భారత్‌తో జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. ప్రారంభంలో వెంటవెంటనే మూడు వికెట్లను కోల్పోయినప్పటికీ- ఆ తరువాత కుదురుకుంది. తెగించి ఆడుతోంది. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. టీ విరామ సమయానికి మూడు వికెట్ల నష్టానికి 234 పరుగులు చేసింది ఆసీస్.స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్.. మరోసారి రెచ్చిపోయాడు. సెంచరీ బాదాడు. రెండో టెస్ట్‌లో కూడా అతను సెంచరీతో కదం తొక్కిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్ తొలి ఇన్నింగ్‌లో 140 పరుగులు బాదాడు. ఇప్పుడు ఇంకోసారి 100 మార్క్‌ను అధిగమించాడు. 103 పరుగులతో క్రీజ్‌లో నిలిచాడు. మరో ఎండ్‌లో స్టీవ్ స్మిత్ 65 పరుగులతో ఆడుతున్నాడు.వర్షం వల్ల తొలి రోజు అర్ధాంతరంగా ముగిసిన విషయం తెలిసిందే. 28 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో రోజు క్రీజ్‌లో అడుగు పెట్టారు ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ. ప్రారంభంలోనే జస్‌ప్రీత్ బుమ్రా వీరిద్దరినీ బలి తీసుకున్నాడు. అద్భుతమైన స్వింగ్ బంతులతో పెవిలియన్ దారి పట్టించాడు.మార్నస్ లంబుషేన్ కూడా ఎంతో సేపు క్రీజ్‌లో నిలువలేకపోయాడు. నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో స్లిప్స్‌లో విరాట్ కోహ్లీకి క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. ఆఫ్ స్టంప్స్‌కు దూరంగా వేసిన ఫుల్లర్‌ను డ్రైవ్ చేయబోయాడు లంబుషేన్. ఆ బంతి కాస్త బ్యాట్ ఎడ్జ్ తీసుకుని స్లిప్స్ వైపు దూసుకెళ్లింది. సెకెండ్ స్లిప్‌లో ఉన్న కోహ్లీ దాన్ని షార్ప్‌గా అందుకున్నాడు. దీనితో 74 పరుగుల వద్ద మూడు వికెట్లను కోల్పోయింది ఆస్ట్రేలియా.దీనితో పూర్తిగా మ్యాచ్ భారత్ చేతుల్లోకి వచ్చినట్టయింది గానీ.. ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ అడ్డుకున్నారు. చెలరేగి ఆడుతున్నారు. ప్రత్యేకించి- ట్రావిస్ హెడ్ వన్డే ఫార్మట్‌లో దుమ్ము లేపాడు. 116 బంతుల్లోనే వంద పరుగులు చేశాడంటే అతని స్పీడ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇందులో 13 బౌండరీలు ఉన్నాయి. సిరాజ్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ తల మీదుగా కొట్టిన ఫోర్.. హైలైట్.భారత్ అంటే రెచ్చిపోతాడీ బ్యాటర్. భారత్‌పై ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రెండు, ఐసీసీ వరల్డ్ కప్ ఫైనల్‌లో సెంచరీ అందుకున్నాడు. బీజీటీ ట్రోఫీలో తొలి టెస్ట్‌లో 89 పరుగులతో రాణించాడు. రెండో టెస్ట్‌లో 140 బాదాడు. ఇప్పుడు మరోసారి ఆ మార్క్ అందుకున్నాడు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడుతున్నాడు ట్రావిస్ హెడ్.

# సంక్రాంతికి వస్తున్నాం.. అసలైన ఫెస్టివల్ వైబ్



ఈ సంక్రాంతికి టాలీవుడ్ సినిమాలు చాలా స్పెషల్ గా ఉండబోతున్నట్లు అర్థమవుతుంది. ఇక పండుగకు ముందే అభిమానుల హృదయాలను సంతోషభరితంగా చేస్తూ, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నుంచి బ్యాక్ టూ బ్యాక్ అప్డేట్స్ రాబోతున్నాయి. వెంకీ - అనిల్ రావిపూడి కాంబినేషన్లో రాబోతున్న "సంక్రాంతికి వస్తున్నాం" చిత్రం అసలైన ఫెస్టివల్ వైబ్ క్రియేట్ ఇవ్వబోతోంది. ఈ సినిమా 2025 జనవరి 14న పండుగ రోజున విడుదలకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే.ఇక ఈ సినిమా ప్రమోషన్స్ ఇప్పుడు హీట్ పెంచుతున్నాయి. పక్కా ప్లాన్ తోనే సినిమాపై మరింత హైప్ పెంచుతున్నారు. ఈ సినిమాలో "మీను" పాట ఇటీవల విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ పాటలో సాంప్రదాయ సందేశాలతో పాటు ఆసక్తికరమైన డ్యాన్స్ మూమెంట్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. సంక్రాంతి స్పెషల్ సాంగ్ త్వరలో విడుదలవుతుందని ప్రకటించడంతో, పండుగ సీజన్ మొదటి సంబరాలకు శ్రీకారం చుట్టినట్లైంది. ముఖ్యంగా వెంకీ ఐశ్వర్య రాజేష్ మధ్య కెమిస్ట్రీ హైలెట్ కాబోతున్నట్లు అర్థమవుతుంది.సంక్రాంతి సందర్భంగా ప్రమోషన్లకు చాలా గ్రాండ్ ప్లాన్ చేస్తున్నారు. టీవీ, టాక్ షో లలో టీం పాల్గొనడం, ప్రత్యేక ఇంటర్వ్యూలతో ప్రేక్షకులను చేరుకోవడం జరుగుతోంది. ఈ సినిమా టీం అందరికీ ఇదొక పండగ అనుభూతి కలిగించేందుకు సిద్ధంగా ఉందని చెప్పడంలో సందేహం లేదు. మరికొద్ది రోజుల్లో విడుదల కానున్న ట్రైలర్ సినిమా మీద ఉన్న అంచనాలను మరింత పెంచనుంది. సినిమాకు ఇప్పటికే పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అయ్యాయి. ఇక ట్రైలర్ తో ఆ అంచనాల స్థాయి మరింత పెరిగే అవకాశం ఉంది.ఫ్యామిలీ ఆడియెన్స్ లో వెంకటేష్ కు ఎలాంటి గుర్తింపు ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక అనిల్ రావిపూడి అలాంటి మంచి ఎంటర్టైన్మెంట్ కథలను తనదైన శైలిలో ప్రజెంట్ చేయగలడు. "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా అన్ని వర్గాల ఆడియెన్స్ ను ఆకట్టుకునే విధంగా ఉంటుందని హడావుడి చూస్తేనే ఒక క్లారిటీ వచ్చేస్తోంది. ఇక సినిమా విడుదలకు ముందు ప్రీ రిలీజ్ వేడుకలను గ్రాండ్ గా నిర్వహించనున్నారు.సినిమా టీం సంక్రాంతి వేడుకలను ప్రేక్షకులతో కలిసి ఆనందంగా జరుపుకోవడానికి ఈ వేడుకకు సిద్ధమవుతోంది. ఈ వేడుకలు ప్రేక్షకుల్లో మరింత హైప్ క్రియేట్ చేస్తాయని చెప్పవచ్చు. ఇక నుంచి మొత్తం ఆడిరిపోద్ది అంటూ మేకర్స్ స్ట్రాంగ్ కాన్ఫిడెన్స్ తో కనిపిస్తున్నారు. ఈ సంక్రాంతి బరిలో "సంక్రాంతికి వస్తున్నాం" సహా పలు పెద్ద సినిమాలు ఉన్నాయి. పెద్ద చిత్రాల పోటీలో కూడా ఈ సినిమా తనదైన స్థానాన్ని సంపాదించేందుకు రెడీగా ఉంది.

# బన్నీతో మాట్లాడిన అట్లీ ఎందుకో తెలుసా?

పాన్ ఇండియాలో పుష్ప-2 వసూళ్ల సునామీ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే చిత్రం వరల్డ్ వైడ్ గా 1500 కోట్ల వసూళ్లకు చేరువలో ఉంది. ఆ సినిమాకు పోటీగా మరో సినిమా కూడా లేకపోవడంతో పుష్ప మేనియా కొనసాగుతుంది. బాలీవుడ్ లోనే 600 కోట్ల వసూళ్లను ఇప్పటికే రాబట్టింది. బాహుబలి-2,దంగల్ రికార్డులు సైతం తిరగరాస్తుందా? అన్న అంచనాలున్నాయి. అయితే సరిగ్గా ఇదే సమయంలో వరుణ్ ధావన్, కీర్తి సురేష్ జంటగా నటించిన బేబిజాన్ ఈనెల 25న భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది.కలీస్ దర్శకత్వం వహించిన యాక్షన్ థ్రిల్లర్ కి అట్లీ రచనతో పాటు నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సినిమాపై ప్రత్యేకమైన బజ్ క్రియేట్ అవుతుంది. ఇంత వరకూ బాక్సాఫీస్ వద్ద అట్లీ సినిమాలు ఫెయిలైంది లేదు. అన్నీ భారీ విజయాలు సాధించాయి. షారుక్ తో తెరకెక్కించిన జవాన్ బాక్సాఫీస్ ని షేక్ చేసింది. దీంతో బేబీజాన్ పుష్ప-2కి పోటీగా మారుతుందని ఆ సినిమా వసూళ్ల పై ప్రభావం చూపిస్తుందనే ప్రచారం జరుగుతోంది.ఈ నేపథ్యంలో తాజాగా ఈ ప్రచారంపై అట్లీ స్పందించారు. పరిశ్రమలో ఎప్పుడూ ఆరోగ్యకరమైన వాతావరణమే ఉంటున్నారు. బన్నీ-తాను మంచి స్నేహితులం అని, పుష్ప2 డిసెంబర్ మొదటి వారంలో రిలీజ్ అయింది. మా సినిమా నాల్గవ వారంలో వస్తుంది. అలాంటప్పుడు పోటీ ఎలా అవుతుంది అని ప్రశ్నించారు. అన్ని విషయాలు ఆలోచించే బేబీజాన్ రిలీజ్ తేదీని ఫిక్స్ చేసాం. మా సినిమా విజయం సాధించాలని బన్నీ కోరుకుంటున్నారు.మా టీమ్ ని విష్ చేసారు. నాతో , వరుణ్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. మేమంతా ఎంతో పాజిటివ్ గా ఉన్నామని అట్లీ తెలిపారు. దీంతో రిలీజ్ విషయంలో బేబీ జాన్ టీమ్ ఎక్కడా జంకలేదని అర్థమవుతుంది. నాల్గవ వారం రిలీజ్ అవుతుంది కాబట్టి అంత ప్రభవం సినిమాపై ఉండదు. సినిమాకు హిట్ టాక్ వస్తే? బేబిజాన్ మంచి వసూళ్లు సాధించే అవకాశం ఉంది. అయితే పుష్ప-2 తో పాటు మరో బాలీవుడ్ సినిమా ఛావా రిలీజ్ అవ్వాల్సి ఉంది. కానీ సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఛావాకి దక్కక్కపోవడంతో ఆ సినిమా వాయిదా పడిన సంగతి తెలిసిందే.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM